ప్రజాశక్తి
బుధవారం 04 జనవరి 2023
5
కర్నూలు





సిఐటియు మహాసభల్లో చర్చిస్తున్న కర్నూలు జల్లా ప్రతినిధులు

అభివృద్ధిపథంలో జిల్లా పరిషత్

- ఏడాదిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు
- చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి మహాత్మగాంధీ కలలు కన్న నిజమైన, అర్థవంతమైన గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా, సుపరిపాలన అందించుటకు ఏడాదిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆయన మీడియాకు అనేక అంశాలను మంగళవారం వెల్లడించారు. ముఖ్య మంత్రి మానస పుత్రిక అయిన గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణకు , పునర్విభజనకు మునుపు వున్న రెవిన్యూ డివిజన్ల పాతిపదికన, కర్నూలు నంద్యాల, ఆదోని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి పోస్టుల భర్తీ చేశామని పేర్కొన్నారు. ఎంపిడిఓల పదోన్నతుల ప్రక్రియ 2022-డిసెంబర్ మొదటి వారంలోపు పూర్తి చేయ తలబెట్టినప్పటికీ, ఇతర జిల్లాలకు సంబందించి కొద్ది మంది పరిపాలనాధికారులు, ఎంపిడిఓల పదోన్నతులలో తమ కోటా పెంపుదలకై న్యాయ స్థానంను ఆశ్రయించుట వలన - పదోన్నతుల ప్రక్రియకు తాత్కాలికంగా నిలిపివేశమన్నారు. జూనియర్ సహాయకుల ఖాళీలు - కొన్ని ఇతర వర్గాలకు ప్రత్యేకించినందున లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ కింద నోటిఫై చేశామన్నారు. టైపిస్టు పోస్టు నిర్వహణకు అర్హులైన దిగువ కేడర్ల సిబ్బందికి, లభ్యతమేరకు ఒక వారం లోపల పదోన్నతుల కల్పన ఉంటుందన్నారు. రికార్డు, లైబ్రరీ, ల్యాబ్ సహాయకుల పోస్టులను నేరుగా నియమించుట నిషేదించినందున ఎప్పటికప్పుడు అర్హులైన సిబ్బంది లభ్యత మేరకు దిగువ కేడరు సిబ్బందికి పదోన్నతులు కల్పించి భర్తీ చేశామన్నారు. ఆఫీసు సబార్డినేట్లు , స్వీపర్లు, వాచ్‌మెన్ల పోస్టులు ఎక్కువ సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని, పరిహారపు నియామకం కింద ఇలాంటి పోస్టులలో విధులు నిర్వర్తించుటకు సమ్మతించిన వారికి ఎప్పటికప్పుడు నియమించుట ద్వారా భర్తీ చేశామని, ఇట్టి ఖాళీలను ఔట్ సోర్సింగ్ ద్వారా కాంట్రాక్టు పాత్రిపదికన నియమించుటకు, అలాంటి వారికి పారితోషికం చెల్లించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.



ఆదాయ వనరులు : కర్నూలు జిల్లా ప్రజా పరిషత్తు ఈ ఏడాదిలో వీలైనంత త్వరగా, కర్నూలు , నంద్యాల జిల్లాల వ్యాప్తంగా వున్న జిల్లా ప్రజా పరిషత్తు స్థలాలను, భవనాలను గుర్తించి, వాటి ద్వారా ఏ విధంగా ఆదాయాన్ని పెంపొందించుకొనుటకు పరిశీలించి, ప్రభుత్వా నికి నివేదించుట ద్వారా అనుమతి పొందే వాటికి ప్రభుత్వానికి నివేదిం చామన్నారు. స్టాంపులు , రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో జిల్లా ప్రజా పరిషత్తు నిత్యం పర్యవేక్షణ చేస్తూ , జిల్లా ప్రజా పరిషత్తుకే కాకుండా మండల ప్రజా పరిషత్తులకు సర్దుబాటు కాగల స్టాంపు డ్యూటీ మొత్తాల కు కషి చేస్తున్నామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తు పరంగా ఆక్రమణలకు గురైన ఆస్థులపై ప్రత్యేక పరిశీలన నిర్వహిస్తున్నామన్నారు. ఆక్రమణలకు గురైన వాటిని స్వాధీనం చేసుకొను ప్రణాళిక రూపొందించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తుకు గ్రాంటు-ఇన్-ఎయిడ్, అసైన్డ్ రెవిన్యూ, సొంత మార్గాల కింద సమకూరు నిధులను పారదర్శకంగా, ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు జవాబుదారి తనంతో వినియోగించుకు పలు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరం వరకు జిల్లా ప్రజా పరిషత్తులో నిర్వహించిన కార్యకలాపాలపై లేవనెత్తిన దాదాపు 350 అభ్యంతరాల పరిష్కారానికి ఒక ప్రత్యేక డ్రైవ్ లాంటి కార్యక్రమం చేపడుతామన్నారు. నాన్ ప్రొవిన్షియలైజ్డ్ సిబ్బంది ఎవరైతే గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ చేశారో అలాంటి వారికి 27 మందికి మాసం ఒక్కింటికి రూ.4,83,254 సంవత్సరానికి రూ.57,99,048 జిల్లా ప్రజా పరిషత్తు సాధారణ నిధుల నుండి చెల్లిస్తున్నామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తు ప్రావిడెంటు ఫండ్ ఖాతాదారులు మొత్తం 7202 మంది నుండి మాసం ఒక్కింటికి సుమారు రూ.19.60 కోట్లు జమ అవుతుందన్నారు. మౌళిక వసతులు అభివృద్ధి కార్యక్రమాల పరంగా 58 సిబిడబ్ల్యుఎస్ పథకాల ద్వారా కర్నూలు- నంద్యాల జిల్లాలోని 662 ఆవాసాలకు రక్షిత మంచి నీటి సౌకర్యం వీటి నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.64.42 కోట్ల మేర, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.73.82 కోట్ల మేర పరిపాలన పరంగా ఆమోదించామన్నారు. 2021-22 , 2022-23 ఆర్థిక సంవత్సరంలో అంచనా విలువతో 80 పనులు చేపట్టి, రూ.2.18 కోట్ల ఖర్చుతో 43 పనులు పూర్తి చేశామన్నారు. వాస్తవంగా, 15వ ఆర్థిక సంఘం కింద రూ.24.25 కోట్ల విధులు మాత్రమే 2021-22 ఆర్థిక సంవత్సరంలో సమకూరినవి, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి నిధులు సమకూరలేదని, జడ్‌పి సాధారణ నిధుల నుండి 2021-22 , 2022-23 ఆర్థిక సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో మరీ ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ఆవాసాలలో, అంగన్వాడి కేంద్రాలలో మౌళిక వసతుల కల్పన తదితర వాటికి సంబంధించి 121 పనులను చేపట్టి రూ.2.74 కోట్ల వ్యయంతో 64 పనులు పూర్తి చేశామన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసిన తదనంతరం, షెడ్యూల్డు కులముల సేవా సహకార సొసైటీకి రూ.51,53,639, జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి 2016 ప్రత్యేకించిన నిధుల నుండి చెల్లింపు.ప్రజా ప్రతినిధుల నుండి మౌళిక వసతుల కల్పనకు సంబంధించి అందిన ప్రతిపాదనలను నిధుల లభ్యత మేరకు పరిశీలించి, అందుకు అనుగుణంగా వాటిని మంజూరు చేశామన్నారు. సమావేశాల సందర్భంగా వచ్చే ప్రజా ప్రతినిధుల వసతికొరకు ఒక అతిథిభవనం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తు ప్రస్తుత పాలకవర్గం ఏర్పాటియిన పిమ్మట 04 సర్వసభ్య సమావేశాలను నిర్వహించామన్నారు. స్థాయీసంఘాల ఆధ్వర్యంలో ఎనిమిది సమావేశాలను నిర్వహించామన్నారు. ఇలాంటి అన్ని సమావేశలలో వివిధ శాఖలకు సంబంధించి, వివిధ రకాల పనులకు రూ.812.13 కోట్ల అంచనా విలువతో దాదాపు 38205 పనులకు తీర్మాణం చేశామన్నారు.

నూతన విద్యా విధానం ప్రమాదకరం

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్



మట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ఎంతో ప్రమాదకరమైందని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ నూతన విద్యా విధానం - విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై బాలికల సంక్షేమ హాస్టల్లో సెమినార్ నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు అధ్యక్షత వహించిన సెమినార్‌లో కె. సురేష్ కుమార్, డాక్టర్ మాధవి , హాస్టల్ వార్డెన్ కరుణ మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆడపిల్లలకు వేగుచుక్క, భారత తొలి ఉపాధ్యాయిని సావిత్రీ భాయి పూలే అనిఅన్నారు. ఆమె మహారాష్ట్ర సతారా జిల్లాకు చెందిన నయాగావ్‌లో 1831 జనవరి 3న జన్మించారన్నారు. ఈమెది బాల్య వివాహమని, ఆనాటి సమాజంలో స్త్రీల సమగ్ర అభివృద్ధి కోసం, అన్ని వర్గాల మహిళల విముక్తి కోసం ఉద్యమాలు ఒక వైపు జరుగుతున్నాయని, సామాజిక, ఆర్థిక దాడి, స్త్రీ అస్తిత్వాన్ని నాశనం చేసే కుట్ర మరో వైపు ప్రజల స్థితిగతులు, సాంఘిక దురాచారాలు, బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటివి సావిత్రీభాయిని కదిలించాయన్నారు. సాంఘిక దురాచారాల నుండి మహిళల విముక్తి కోసం సంస్కరణకు నాంది పలికారన్నారు. పీడిత ప్రజలను సంఘటిత పరచి, బానిస పీడన నుండి విముక్తి కోసం చేసే కృషితో పాటు స్త్రీలకు విద్య, మానవ హక్కుల ఉండాలని గళంవిప్పిన దంపతులు సావిత్రీభాయి, జ్యోతిరావు పూలేలు సాంఘిక దురాచారాల నుండి విముక్తి కావాలంటే విద్య అవసరమని గుర్తించారన్నారు. 1848లో మహారాష్ట్రలోని పూనెలో ఒక ఇంట్లో బోధన మొదలుపెట్టారన్నారు. ఆమె ప్రధానోపాధ్యాయినిగా 9 మంది బాలికలతో ప్రారంభమైన ఆ బడి వేల సంఖ్యలో ఆడపిల్లలు చదువుకోవడానికి ఊపిరి పోశారన్నారు. స్త్రీలను పురుషులతో సమానంగా చూడాలని, మూఢ విశ్వాసాలను పారద్రోలాలని జానపద కళారూపాలను రూపొందించారు. వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేశారన్నారు. అనాథస్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేయించారన్నారు. సత్యశోధక సమాజపు మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర, వితంతు వివాహాలను జరిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప, ఐద్వా జిల్లా నాయకురాలు కెఎస్. పద్మ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమర్‌బాబు, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత విభేదాలతో ఆక్రమణలు వెల్లడి

తొలగించేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న యూకాన్ షాపులో అంతర్గత విభేదాలతో అక్రమంగా నిర్మించిన షాపులను తొలగించేందుకు దారితీసింది. సాయి మొబైల్స్ యజమాని చంద్రశేఖర్ యూకాన్ షాపి ముందు భాగాన అక్రమంగా 14 షాపులను నిర్మించారు. అక్కడే మొబైల్ షాపులు ఎక్కువగా ఉండడం చేత లోపల ఉన్న మొబైల్ షాపులకు వ్యాపారం రావడంలేదనే, ఉద్దేశంతో మున్సిపల్ అధికారులకు తెలిపారు. దీంతో పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ గత ఫిబ్రవరి, జులై నెలలో సంబంధిత అక్రమ నిర్మాణాల్లో ఉన్న యజమానులకు కాంప్లెక్స్ యజమానికి నోటీసులను జారీ చేశారు. చివరికి కోర్టు దిక్కారం కింద కేసు కంటెంట్ అయింది. దీనితో కమిషనర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు తమ సిబ్బందితో వచ్చారు. సంబంధిత షాపుల యజమానుల, బాడుగకు తీసుకున్న షాపు యజమానులకు అధికారులకుమధ్య వాగ్వివాదం జరిగింది.



పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్న

కోర్టులో ఉన్న వాటిని ఎలా మీరు తొలగిస్తారం టూ ఎదురు తిరిగారు. కోర్టు నుండి తమకు ఆదేశాలు ఉన్నాయని గతంలో మీకు నోటీసులు ఇచ్చిన పెడ చెవిన పెట్టడం చేతనే నేడుకూల్చడానికి వచ్చామని చెప్పారు. మా షాపులు తీసుకోవడానికి వారం రోజులు సమయం ఇవ్వాలని అలా ఇవ్వడానికి వీలుకాదని చెప్పడంతో కనీసం ఒకరోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో తీవ్ర ఆవేదనకు గురఅయిన షాపు యజమాని ఆరిఫ్ పెట్రోల్ పోసుకొని అధికారుల ముందేఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని వారించి అతనిపై నీళ్లు తెచ్చి పోసి శాంతింపజేశారు. ఆరు లక్షలు వడ్డీల కు తెచ్చి షాప్ పెట్టుకున్నాను. షాపు లేకపోతే నేను ఎలా కట్టాలి అని చెప్పి ఆవేదనతో ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు.

14 సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటున్న
- ఎకె సెల్ పాయింట్ యజమాని అబ్రార్



షాపింగ్ కాంప్లెక్స్ యజమాని వద్ద అధికారికంగా తాము షాపులను తీసుకున్నాం. ప్రతినెల రూ.7000 బాడుగలు కూడా చెల్లిస్తున్నాను. తాము బతకకూడదు అనే ఉద్దేశంతో మాపై కక్ష సాధింపుగా కొందరు కోర్టుకు వెళ్లారు.

ఈ షాపులు తీసేస్తే రోడ్డున పడాల్సి వస్తుంది
- సుభాన్ మొబైల్స్ యజమాని సుభాన్

తాను గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ షాపులో మొబైల్స్ పెట్టుకొని వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాను. నెలకు రూ.6000 బాడుగ ఇస్తున్నాను. అకస్మాత్తుగా షాపులు కూల్చేస్తామంటే తామెలా బతకాలి.



కోర్టు ఆదేశాల మేరకే అక్రమ కట్టడాలు కూల్చేందుకు వచ్చాం
- సిటీ ప్లానర్ పి. ప్రదీప్ కుమార్

అక్రమ కట్టడాలు తొలగించ డానికి తాము షాపింగ్ కాంప్లెక్స్ యజమానికి షాపు ఓనర్లకు ఫిబ్రవరిలో జూలై నెలలో నోటీసులు కూడా ఇచ్చాం. అందుకు షాపింగ్ కాంప్లెక్స్ యజమాని ఇస్మాయిల్‌బేగ్, షాపుల ఓనర్లు స్పందించకపోవడంతో దాము కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చడానికి వచ్చాం.



మాట్లాడుతున్న సిటీ ప్లానర్ పి. ప్రదీప్ కుమార్

సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి

- టిడిపి కర్నూలు ఇన్చార్జి టి.జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న టి.జి భరత్

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను భారతరత్న అవార్డుతో గౌరవించాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని మౌర్యఇన్‌లో టిడిపి నగర మహిళా విభాగం ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సంద ర్భంగా టిజి భరత్ సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొప్ప వ్యక్తుల చరిత్రను ప్రభు త్వాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నా రు. సావిత్రి బాయి పూలే మహిళల విద్య కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తికి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన గుర్తింపునిస్తే ప్రజలకు కూడా వారి గొప్పతనం తెలిసి మార్పు వస్తుందన్నారు. నేడు మహిళలు విద్యలో రాణిస్తున్నారంటే అందుకు సావిత్రిబాయి పూలే పోరాటాలు, సేవలే కారణమన్నారు. కార్యక్రమంలో స్టేట్ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ లక్ష్మి, నగర మహిళా అధ్యక్షులు రాజ్యలక్ష్మి, అధికార ప్రతినిధి విజయలక్ష్మి, అయాత్, లక్ష్మీదేవి, సుశీలమ్మ, కల్యాణి, రాజీ, శాంతి, తులసి, పాల్గొన్నారు.



వైసిపి కార్యాలయంలో సావిత్రిబాయి పూలేకు నివాళ్లు అర్పిస్తున్న వైసిపి నాయకులు

మహిళల హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : మహిళల హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే అని వైసిపి కర్నూలు, నంద్యాల జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్లు కడప జిల్లా జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిబాయి జయంతి సందర్భంగా వైసిపి జిల్లా కార్యాలయంలో రీజనల్ కో ఆర్డినేటర్లలతో పాటు జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డిలు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ స్త్రీ విద్యా విప్లవ కారిణి నేటి మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రి బాయి పూలే అని, వేల సంవత్సరాల స్త్రీల బానిసత్వానికి విముక్తి మార్గదర్శిణి విద్యా విజ్ఞానం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను స్త్రీ జాతికి ప్రసాదించి, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త ఆమె అని పేర్కొన్నారు. భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శవంతురాలని కొనియాడారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు సిహెచ్. మద్దయ్య, చంద్రబోస్, బత్తుల లక్ష్మకాంతయ్య, ధనుంజయ ఆచారి, నగరూరువాసు, క్రాంతి, పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న ఇఒఆర్‌డి సందీప

సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామసభ

ప్రజాశక్తి-సి బెళగల్

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా నివారణకు ఇఒఆర్‌డి సందీప్ మంగళవారం కంభదహాల్ లో సదస్సు నిర్వహించారు. ముందుగా గ్రామసభ చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అలాగే గ్రామంలో వీధుల్లో తిరుగుతూ పారిశుధ్యపనులను చేపట్టారు. ఇక్కడే సీజనల్ వ్యాధుల రాకుండా తగు చర్యలు చేపట్టుటలో అలసత్వం తగదన్నారు.

మహిళా విద్యకోసం పాటుపడిన సావిత్రిబాపులే



సావిత్రిభాయిపూలేకు విసి ఆనందరావు నివాళి

విసి ఆనందరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మహిళా విద్యకోసం పాటుపడిన గొప్ప దార్శినికు రాలు సావిత్రిబాయి పూలే అని విసి ఎ. ఆనందరావుఅన్నారు. తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాయలసీమ విశ్వవిద్యా లయంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. విసి ఆనందరావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ మధుసూదన్ వర్మ టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని నివాళులర్పించారు.

ప్రభుత్వ పురుషుల కళాశాలలో: ప్రభుత్వ పురుషుల కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. కళావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా మహిళా అధ్యాసమలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ బి.సుజాత అధ్యాపకులు డాక్టర్ జఫరున్నీసా, షాజిదాబి, డాక్టర్ వి. వింధ్య వాసినీ దేవి, డి. శశికళ, వి.నాగరత్నమ్మ, అశ్విని, బ్యూలా ఫకృన్నిసాబేగం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కళావతి

సిల్వర్ జూబ్లీ కళాశాలలో: సిల్వర్ జూబ్లీ కళాశాలలో ప్రిన్సిపల్ వివి.సుబ్రహ్మణ్యకుమార్ అధ్యక్షతన ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి ,ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ విమలరోథ్, మహిళా సాధికారక విభాగపు కార్యదర్శి అక్తర్‌భాను, అధ్యాపకులు పాల్గొన్నారు.



సిల్వర్ జూబ్లీ కళాశాలలో నివాళులు అర్పిస్తున ప్రిన్సిపల్

వెల్దుర్తి: మహిళా అక్షరాస్యతకు బాటలు వేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు.క్రిష్ణగిరి మండలం తొగర్చేడు ఎంపియుపి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

మాట్లాడుతున్న కె.మోహన్



సావిత్రిభాయిఫూలే బాటలో సామాజిక ఉద్యమం

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్:



కెవిపిఎస్ కార్యాలయంలో సావిత్రిబాయికి ఘననివాళి

సావిత్రి బాయి బాటలో సామాజిక ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకవెల్దామని కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు సూచించారు. 192 యేళ్ల క్రితం 1831 లో జన్మించిన మహాసాధ్వి సావిత్రిబాయి పూలే జీవితమే మనకు మహా సందేశమని అన్నారు. మంగళవారం కర్నూలు బుధవారపేట లోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఆంధ్రా గురుస్వామి అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నగేష్, కెజిబిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కష్ణ, మహిళా నాయకురాలు డి విజయమ్మ, కర్నూలు న్యూ సిటీ అధ్యక్షులు యేసు రాజు మాట్లాడారు. తొమిదేళ్ల వయస్సులోనే వయసులో పెళ్లి చేసుకుని, సాంప్రదాయ సంకెళ్ల కింద మహిళలను బలిచేసే వ్యవస్థలో క్రాంతి కిరణం లా మహాత్మా జ్యోతిబా పూలే చేయి పట్టి తన భావాన్ని సైతం వంటబట్టించుకుని అనగారిన వర్గాల గుండెల్లో చిరస్తాయిగా నిలిచి పోయారన్నారు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులలో ఉన్న స్త్రీలకు కూడా చదువుకునే హక్కు లేని సమాజంలో తను చదువు నేర్పారన్నారు. చదువుద్వారా మాత్రమే జానం, ప్రశ్నించే తత్వం వస్తుందని గుర్తించారన్నారు. సావిత్రిబాయి సూద్రులను అక్కున చేర్చుకుని విద్య నేర్పించారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడి, వితంతు వివాహాలను ప్రోత్సహించారన్నారు. స్త్రీలకు దళితులకు విద్య నేర్పుతుందనే నెపంతో ఇంటి నుండి గెంటి వేయబడ్డా పట్టు విడవకుండా స్నేహితురాలు ఫాతిమా షేక్ సహాయంతో ప్రారంభమైన పాఠశాలలు ఒకటికి రెండై 53 నడిపారన్నారు. వితంతు పిల్లల సంరక్షణ కేంద్రాలు, అత్యాచార బాధితుల కేంద్రాలు, ప్లేగు వ్యాధిగ్రస్తుల కేంద్రాలు లాంటివెన్నో నడిపారన్నారు. సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిస్తున్న కెవిపిఎస్ సంఘంగా మరో అడుగు ముందుకేస్తూ.. సావిత్రిబాయి జన్మదినాన పూలే,అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించి సేవలు కొనసాగించాలని తలపెట్టామన్నారు. విజ్ఞాన కేంద్రం ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్‌బాష, కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ అధ్యక్షులు ఆర్.రమణ, డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఆర్.పెద్దబాబు, జిల్లా కమిటీ సభ్యులు చిన్న రోషన్న, వెంకటస్వామి, కెవిపిఎస్ ఓర్వకల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, మద్దిలేటి, రాజ్ కుమార్, లక్ష్మన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

దుర్గంధభరితం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

ఇంజనీర్లకు సమీపంలో ఉన్నా మరమ్మతులకు నోచుకోని వైనం

పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ. పుల్లారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సూపర్ స్పెషాలిటీ బ్లాక్ వద్ద మరుగు దొడ్ల పైపు లైను పగిలి ఆ ప్రాంతం అంతా దుర్వాసన వస్తున్నా అధికారులు పట్టించకోవడం లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ పుల్లారెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం బృందం జిజిహెచ్ లోని సూపర్‌స్పెషాలిటీ బ్లాక్ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి, నాగరాజు, వేంకటేశ్వర్లు మాట్లాడుతూ కలెక్టరేట్ ఎదురుగా ఇంజనీర్ల కార్యాలయానికి సమీపంలో ఉన్నా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరమ్మతులకు నోచుకోవడం లేదన్నారు. ఎపిఎంఎస్ఐడి ఆఫీస్ సమీపంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గోడల సిమెంటు పెచ్చులు ఊడి పడుతుందన్నారు. మలమూత్రాల పైపులైన్లు లీకేజీ అయి భరించలేని దుర్వాసన వస్తుందన్నారు. రోజు ఇంజనీర్లు చూస్తూ పోతున్నారే తప్ప మరమ్మతులు చేయాలని స్పృహ లేదని విమర్శించారు. మరోపక్క ఆసుపత్రుల అభివృద్ధికి వందల కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నా. కర్నూలు ఆసుపత్రిలో చిన్న చిన్న మరమ్మతులు కూడా ఎందుకు చేయడం లేదన్నారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఆస్పత్రి భవనాలను వెంటనే మరమ్మతులు చేయాలని కలెక్టర్ ఆదేశించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, జి.లక్ష్మన్న, టి.హరికృష్ణ, ఎన్ శ్రీనివాసులు, ఎస్‌పి మహబూబ్ బాషా, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.



ఆర్‌టిసి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలకు ఆర్ డిటి సంస్థ అందించిన ఉచిత సైకిళ్లను జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు, ఆర్‌డిటి కోఆర్డినేటర్ రామేశ్వరి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ అందిస్తున్న సహాయ సహకారాలను ప్రతి విద్యార్థిని వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా పేదవారికి కార్పొరేట్ స్కూల్లో చదివించడానికి ఆర్‌డిటి సంస్థ సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. అదేవిధంగా ఆర్‌డిటి సంస్థ కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శనీయమని ఆయన ప్రవచనాలు నేటి మానవాళికి దశా దిశా నిర్దేశకమని ఆదోని టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తెలిపారు. మంగళవారం ఆదోని కల్లుబావి వీధిలో వాల్మీకి మహర్షి నూతన మందిరం నిర్మాణం కొరకు రూ లక్ష విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. టిడిపి హయంలో వాల్మీకుల ఆర్థిక అభివృద్ధి కోసం మాజీ సీఎం చంద్రబాబు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. మంచి ప్రవర్తనతో ప్రతి ఒక్కరూ జీవించి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకులు మల్లి,వీరేష్, చిన్న, స్వామి, రాజు, ఈరన్న, శివరాం మారెన్న,వెంకటేష్ ఉన్నారు.


వాల్మీకి నాయకులతో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

కల్తీ మద్యం విక్రయిస్తే చర్యలు

- బార్ అండ్ రెస్టారెంట్లు తనిఖీ చేసిన ఎక్సైజ్ సూపర్డెంట్

ప్రజాశక్తి - ఆదోని

నాసిరకమైన, కల్తీ మద్యమును విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపర్డెంట్ నాగేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం ఆదోని పట్టణంలో దీప్తి, మధురిమ, బార్ అండ్ రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నాణ్యమైన మద్యమనే విక్రయించాల న్నారు. మద్యం నాణ్యత ,స్టాక్ వివరాలు, రికార్డులను పరిశీలించామన్నారు. ఎవరు లేని సమయంలో నామమాత్రంగా తనికెలు నిర్వహించారని పలువురు విమర్శించారు. సాయంత్రం రాత్రివేళలో మద్యం కల్తీ అయ్యే అవకాశం ఉందని ,ఆ సమయంలో తనిఖీలు నిర్వహించాలని పలువురు మద్యం ప్రియులు కోరారు. ఇదేమి పట్టించుకోకుండానే అధికారులు తమ పని ముగించుకొని తిరిగి వెళ్లారు.


మద్యం నాణ్యతను పరిశీలిస్తున్న ఎక్సైజ్ సూపర్డెంట్

వేరుశనగ పంటల పరిశీలన

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల గ్రామం లో వ్యవసాయ బావులు, బోర్లు, హంద్రీ నీవా కాలువల కింద రబీ సీజన్లో సాగు చేసిన వేరుశనగ పంటలను జిల్లా వ్యవ సాయ అధికారిని వరలక్ష్మి, ఏపీఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ పంట నమోదు నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, పీఎం కిసాన్ కింద ఈకేవైసీ పెండింగ్ లోని రైతులు వాలంటీర్ల ద్వారా చేయించుకోవాలన్నారు. సస్యరక్షణ చర్యలు గైకొన్నప్పుడే పంటలు అధిక దిగుబడి పొందుతారన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, వెల్దుర్తి ఏవో అక్బర్ బాషా, వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, ఏఈఓలు, విహెచ్ఎ పాల్గొన్నారు.


కప్పట్రాలలో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిని వరలక్ష్మి

సిఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం

- ఎంపిపి హేమలత, వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు సమన్యా యం జరుగుతోందని ఎంపీపీ జూటూరు హేమలత, వైసీపీ కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, మండల యువ నాయకులు జూటూరు మారయ్య అన్నారు. మంగళవారం మండల కార్యాల యంలో ఎంపీపీ జూటూరు హేమలత, ఆయా సచివాలయాల కన్వీనర్ల ఆధ్వర్యంలో కొత్తగా మంజూరు అయిన 161 పింఛన్లను లబ్దారులకు ఎంపీపీ, కన్వీనర్, ఆయా గ్రామాల సర్పంచులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న పక్షంలో ఏ ఒక్క పింఛను కూడా తీసివేయడం జరగదన్నారు. వైస్ ఎంపీపీ నరసింహులు సర్పంచులు నీలకంఠ, గోవిందరాజులు, ప్రేమ్ కుమార్, ఎంపిటీసీలు, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న. వైసిపి నాయకులు లింగన్న, సేనాపతి, నాగేంద్ర, సేకన్న, బాలకృష్ణ, రమేష్ ఎంపీడీవో సుధాకర్ రాజు, ఈఓఆర్డి సంజన్న, తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లను అందజేస్తున్న ఎంపీపీ హేమలత, వైసిపి నాయకులు నారాయణ, మారయ్య

రైతుల శ్రేయస్సుకే భూ సమగ్ర సర్వే

- మంత్రి గుమ్మనూరు జయరాం
- భూ హక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - ఆలూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల శ్రేయస్సు కొరకు భూ సమగ్రసర్వే చేసి శాశ్వత భూ హక్కు పత్రాని అందిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండలం లోని కాత్రికి గ్రామంలో రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి తమ గ్రామ,వార్డలలోనే సమస్యను పరిష్కరించుకొనేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సోదరుడు నారాయణస్వామి,ఆర్డిఓ మోహన్ దాసు, తహశీ ల్దార్ మల్లికార్జున,ఎంపిపి కురువ శ్రీరాములు,మండల కన్వీనర్ వీరేష్, ఎంపిడిఓ అల్లా బకాష్,ఇంచార్జ్ ఆర్ఐ బసవన్న గౌడ్,విఆర్ఓ అమరేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జిలాన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **ఆదోని రూరల్ :** జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం ద్వారా ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు పరిష్కరం లభిస్తుందని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం పరిధిలో నారాయణపురం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ ఆధ్వర్యంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి అధ్యక్షతన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం ద్వారా లబ్ధిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలకు గ్రామస్తులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప,ఎంపీడీవో గీతావాణి,ఈవోపీఆర్డి జనార్ధన,డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి,ఆర్ఐ జయరాం రెడ్డి,ఎస్ఐ విజయలక్ష్మి, నరసింహామూర్తి, పురుషోత్తంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.


భూ హక్కు పత్రాలు అందజేస్తున్నా మంత్రి గుమ్మనూరు జయరాం


భూ హక్కు పత్రాలు అందజేస్తున్నా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

స్వల్పంగా పెరిగిన పత్తి ధర

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం గరిష్ట పత్తి ధర క్వింటా రూ. 8,250 పలికింది. పత్తి ధర సోమవారం కంటే రూ. 131లు స్వల్పంగా పెరగడంతో రైతులు ఆనందపడ్డారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటా పత్తి కనిష్ట ధర రూ. 5, 696, మధ్య ధర రూ. 7, 869 పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. మంగళవారం మార్కెట్కు 224 (866 క్వింటాళ్లు) లాట్స్ పత్తి వచ్చినట్లు అధికారులు తెలిపారు.


విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

జాతీయస్థాయికి గుండ్లకొండ విద్యార్థి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని గుండ్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తేజస్ కుమార్ జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఉచ్చిరప్ప, వ్యాయామ ఉపాధ్యాయుడు హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి ఆ విద్యార్థికి ప్రత్యేక అభినందనలు గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ కడప జిల్లా ప్రొద్దుటూరు లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 బాల్బ్యాడ్మెంటన్ పోటీల్లో తేజస్ కుమార్ ప్రత్యేక ప్రతిభ కనబరిచినందుకు ఎస్జిఎఫ్ కమిటీ జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశారన్నారు. పోటీలకు విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించినందుకు జాతీయస్థాయిలో పాల్గొనే అర్హత పొందాడున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంషాద్ భువనేశ్వరి, అరుణ, సలీం బాషా, దస్తగిరి, బాషా, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్తీ పత్తి విత్తనాలు, అకాల వర్షాలతో.. నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - హొళగుంద

కల్తీ విత్తనాలు, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నికున్నారు. కార్యదర్శిగా లింగంపల్లి వెంకటేష్, అధ్యక్షులుగా హెచ్ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదోకవాలని ఈనెల 5వ తేదిన కర్నూలులో నిర్వహించే మహాధర్నాలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత సంవత్సరం వరి, వేరుశెనగ, జొన్న వంటి పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం, పత్తికి ఉన్నంతలో మెరుగైన ధర రావటంతో రైతాంగం వరి, వేరుశెనగ, జొన్న వంటి పంటల నుండి పత్తి పంట వైపు మొగ్గుచూపారన్నారు. దీన్ని అవకాశంగా తీసుకొని ప్రైవేటు పత్తి విత్తన కంపెనీలుకల్తీ విత్తనాలను రైతులకు అంటగట్టాయని ఆరోపించారు. **ఆస్పరి :** ఈ నెల 5న అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, మండల కార్యదర్శి రంగస్వామి,టీడీపీ ఎంపీటీసీ రహ్మతుల్లా కోరారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో అఖిల పక్ష రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల్లో పెట్టుబడి పెట్టిన కనీసం పెట్టుబడి కూడా రైతు చేతికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమ ంలో రైతు సంఘం, సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు రెడ్డి, రామాంజినేయులు,రైతు సంఘం సీనియర్ నాయకుడు మాణిక్యప్ప, ఈరన్న,డివైఎఫ్ఐ నాయకులు మురళి,టీడీపీ యువ నాయకులు రామాం జినేయులు, అక్బర్,ఉషేని పాల్గొన్నారు. **కౌతాళం :** నాసిరకం విత్తనాలు, అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు డిమాండ్లతో ఈనెల ఐదవ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. రైతు సంఘం నాయకులు ఉల్లిగయ్య, వలి, ఈరన్న పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు


మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య

విద్యార్థుల జీవితాలతో ఆటలా?

కన్నడ ప్రాథమిక పాఠశాలకు తాళం వేసి గ్రామస్తులు నిరసన

ప్రజాశక్తి - కౌతాళం

విద్య అభివద్ధికి పెద్దపీట్ట వేశామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలు నీటి మూటల ఉన్నాయని, విద్యార్థుల జీవితాలతో ఆటల అని టిడిపి రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలోని కన్నడ ప్రాథమిక పాఠశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 43 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఉపాధ్యాయులు ఇద్దరు ఉండగా ఒకరిని డిప్టేషన్ పై రౌడూర్ గ్రామా నీకి పంపడం తగదన్నారు. ఒకే ఒక ఉపాధ్యాయురాలు ఉండటం వల్ల, పిల్లల అటెండెన్స్, మిడ్ డే మీల్స్, నాడు నేడు పనులు చూసుకోవడం తప్ప పాటలు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లిన కూడా ప్రయోజనం లేకపోవడంతో గ్రామస్తులు ఆధ్వర్యంలో పాఠశాలకు తాళం వేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుని నియమించేంత వరకు తమ నిరసన ఆందోళన కొనసాగు తుందని హెచ్చరించారు.


పాఠశాలకు తాళం వేస్తున్న దృశ్యం

మా అక్క చావుకు కారకులను అరెస్ట్ చేయండి

- పోలీస్ స్టేషన్ ముందు వికలాంగురాలు బైఠాయింపు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

తన అక్క చావుకు కారణమైన వారిని పోలీసులు అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వికలాంగురాలు గంగమ్మ మంగళవారం కోసిగి పోలీసు స్టేషన్ ముందు బైఠాయించింది. వివరాల్లోకి వెళితే .. 'ఓ వైసిపి నాయకుడు తన అక్కను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేస్తే, సర్ది చెప్పాల్సిన వారి కుటుంబ సభ్యులు కూడా నిండు గర్భిణి అని చూడకుండా మా అక్కను వారి ఇంటి ముందే విచక్షణారహితంగా కొట్టాడు. ఆ బాధను భరించలేక, అవమానంతో మా అక్క వారి ఇంటి ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని' వికలాంగురాలు గంగమ్మ కన్నీటి పర్యంతం అయ్యింది. 'మా అక్క చావుకు ఎవరు ఎవరూ కారణమో పూర్తిగా చెప్పి చివరి శ్వాస విడిచిందని' తెలిపింది.కంప్లైంట్ రాసుకున్న పోలీసులు మా అక్క చావుకు కారణమైన వారిని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేసున్నారని వికలా ంగురాలు కన్నీటి పర్యంతము అయ్యింది. నెల రోజులు నుంచి పోలీసు స్టేషన్ చూట్టు తిరిగుతున్నా పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుండడంతో, పోలీసు స్టేషన్ ముందు బైఠాయించానని ఆమె తెలిపింది. ఎఎస్ఐ నాగరాజు వికలాంగురాలుతో మాట్లాడి తోందరలోనే అరెస్టు చేస్తామని సర్ది చెప్పారు. ఈ విషయంపై ఎస్సై రాజారెడ్డికు వివరణ కోసం ఫోన్లో వివరణ కోరగా ఘటన జరిగిన మాట వాస్తవమేనని భూగేని వీరేష్పై కేసు నమోదు చేయడం జరిగిందని, ఆ వ్యక్తి పరారీలో ఉన్నాడని, త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.


పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన దివ్యంగురాల గంగమ్మ

క్రికెట్లో విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - నందవరం

మండల పరిధిలోని పెద్ద కొత్తిలి గ్రామంలో జనవరి 1ని పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. క్రికెట్ టోర్నీమెంట్కు టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, మండల క్లస్టర్ ఇన్చార్జ్ ఖాసీం వలిలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను గ్రామంలో ఏర్పాటు చేయడం క్రీడా స్ఫూర్తికి శుభ పరిమాణం అని, గ్రామాల్లోని యువత కూడా ఆటల పోటీలల్లో పాల్గొని గెలుపోటములు సమానంగా చూడాలన్నారు. యువకులు ఓటమిని గెలుపుకు తొలిమెట్టుగా చేసుకుని ముందుకు వెళ్లాలని, జీవితంలో కూడా గెలుఓటములు ఉంటాయని, వాటిని కూడా అధిగమిస్తూ ముందుకు వెళ్లడమే జీవిత లక్ష్యమని అన్నారు. గ్రామంలో ఎలాంటి ఆటల పోటీలు నిర్వహించిన తమ వంతు సాయం చేయడానికి తాను సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మొదటి బహుమతి ఎమ్మిగనూరు ఫ్రెండ్స్ లెవెన్ టీం కు రూ. 15,116లు, రెండవ బహుమతి పెద్ద కొత్తలి సజీవపురం టీం కు రూ. 10,116 లు చెప్పున నగదు, సీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజేంద్ర రెడ్డి, జబ్బర్, తిప్పారెడ్డి, ఐ టిడిపి వీరేష్, బాలరాజు, ఆదిశేషు, పరశురాముడు, ఎజికేల్ పాల్గొన్నారు.


బహుమతులను అందజేస్తున్న ఈరన్న గౌడ్, ఖాసీం వలి



సబ్ కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన వీఆర్ఏలు

విఆర్ఏలపై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- విఆర్ఏల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - ఆదోని

శాశ్వత భూ హక్కు పథకం పత్రాల పంపిణీ కార్యక్రమం నేపథ్యంలో ఎమ్మిగనూరు శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి విఆర్ఓ, విఆర్ఏల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని విఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ చిన్నస్వామి, డివిజన్ నాయకులు ఎస్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కష్టపడి విధులు నిర్వహించే విఆర్ఏల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్కు వినతి పత్రం అందజేశారు. రెవిన్యూ శాఖలో క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తున్న తమపై బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారు దూషించడం సమంజసం కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు మాట్లాడ కుండా ప్రభుత్వం చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ, పత్తికొండ, నందవరం మండలాల అధ్యక్షులు రామాంజనేయులు, సోమప్ప, రఘు, విఆర్ఏలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆస్తి నష్టం

ప్రజాశక్తి - నందవరం

మండల పరిధిలో కనకవీడు గ్రామంలో వడ్డే అంజన్నప్ప కుమారుడు వడ్డే రంగస్వామి ఇంట్లో విద్యుత్తు షార్ట్ సర్కులేషన్ జరిగి దాదాపు రూ. లక్ష 50 వేల ఆస్తి నష్టం జరిగింది. బాధితుడు రంగస్వామి తెలిపిన వివరాల మేరకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో అకస్మాత్తుగా ఇంట్లో పొగలు రావడం చూసి చుట్టుపక్కల వారు రంగ స్వామి వాళ్ళ అత్త మామకు తెలియజేశా రన్నారు. విషయం తెలుసుకుని వారు వెంటనే వచ్చి ఇంటి తాళాలు పగలగొట్టి చూసేసరికి అక్కడ ఉన్న వస్తు వులు అన్ని బుడిదగా మారాయన్నారు. విద్యుత సర్క్యూట్ కావడంతో రూ.70,000 నగదు, అర తొలం బంగారు దగ్ధం అయిన్నట్లు తెలిపారు. ప్రభు త్వం వడ్డే రంగన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి కృషి

ప్రజాశక్తి - ఆలూరు

మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ సావిత్రిబాయి పూలే అని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెంజెడప్ప అన్నారు. మంగళవారం ఆలూరులోని ప్రైవేట్ శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యం లో సావిత్రిబాయి పూలే 192వ జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ బల్కిష్ బేగం, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు శేఖన్ బీ,రత్నమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కేంజుడప్ప, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పోతురాజు,ఐద్వా మండల అధ్యక్షురాలు శేఖన్ బీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆడపిల్లలకు వేగుచుక్క భారత తొలి ఉపాధ్యాయిని సావిత్రీభాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు వీరస్వామి,గిరిమూర్తి, నాయ కులు విరుపాక్షి పాల్గొన్నారు. **ఆదోని :** సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆరెకల్ బీసీ గురుకుల హాస ల్లో విద్యార్థులు, సమానత్వం, వివాహ వయసు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథు లు, ఆదర్శ మిత్ర మండలి అధ్యక్షురాలు వాణి, గురుకుల బీసీ హాస్టల్ ఇన్ఛార్జీ ప్రిన్సిపల్ నరసమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నాగార్జున, అమ్రేష్, గౌస్, గణేష్ పాల్గొన్నారు.

➤ సావిత్రి భాయి పూలే త్యాగం మరువలేనిదని ఏపీ ఎంటిఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా మున్సిపల్ ఉపాధ్యాయుల సమాఖ్య మహిళా నాయకులు, ఉర్దూ గర్ల్స్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీనా అఫ్రోజ్ను సన్మానిం చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు . **కోసిగి రూరల్ :** మండలంలోని పల్లెపాడు ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతిని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేష్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు భాస్కర్ హసీన, శేఖర్, లావణ్య, శ్రీనివాసులు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **హొళగుంద :** మండల కేంద్రమైన హొళగుందలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ నాగరాజ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్య కర్తలు సోహన్, దుర్గయ్య, సమ్మతి గేరి నాగరాజు, మహిళలు పాల్గొన్నారు. **మాల మహానాడు ఆధ్వర్యంలో... ఎమ్మిగనూరు :** పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు సత్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు పట్టణం మున్సిపల్ ఫ్లోర్ లీడర్,టీడీపీ కౌన్సిలర్ విజిఏ.దయాసాగర్, బిసి నాయకులు డాక్టర్ గణేష్, మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు ఎం.నర్సప్ప, 33వ వార్డు కౌన్సిలర్, అడ్వకేట్ వాల్మీకి రామకృష్ణ నాయుడు, ఎమ్మిగనూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు మధు బాబు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పందికొన్న ఈరన్న లు, పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆదోని డివిజన్ గౌరవ అధ్యక్షులు రాజోలప్ప, రాము, వెంకటపతి,చిన్న, రంగన్న, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.**సిద్ధార్థ డిగ్రీ కాలేజీలో..** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ నాగభూషణం, రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ వార్డెన్ ఆనంద్ పాల్గొని మాట్లాడారు. **మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య** పట్టణంలోని మాలమహానాడు తాలూకా అధ్యక్షులు ఉసేనప్ప ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్ తాలూకా కార్యాలయంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య, నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో కర్నూలు మాల మహానాడు ప్రచార కార్యకర్త వేణుగోపాల్, తాలూకా అధ్యక్షులు ఉసేనప్ప, తాలూకా సెక్రటరీ మల్లేష్, పాల్గొన్నారు. **కౌతాళం :** స్థానిక ప్రతిభ హై స్కూల్లో కరస్పాండెంట్ సయ్యద్ బాషా ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. కరస్పాండెంట్ సయ్యద్ బాషా మాట్లాడుతూ మహా మనిషి సావిత్రిబాయి అని పేర్కొన్నారు. కార్యదర్శి మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి,


మాల మహానాడు ఆధ్వర్యంలో...


కౌతాళంలో..



ఆలూరులో..



ఆదోనిలో..


హొళగుందలో..

సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి : యుటిఎఫ్

గోనెగండ్ల: భారతదేశంలో మొదటి మహిళా సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా నాయకు రాలు నాగమణి,పద్మ,ఇందిర, శ్యామల,ఉమ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరీ, సావిత్రి, నిర్మల, నాగలక్ష్మి, రఫియా, సైదాబాను, లలిత, శాంతి పాల్గొన్నారు. **నందవరం :** సామాజిక విప్లవకారిణి సావిత్రి బాయి పూలే అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె. ఎల్లప్ప అన్నారు. నందవరం జడ్పి ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయినీలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు అరుణ,స్టాఫ్ సెక్రటరీ లచ్చప్ప, లక్ష్మీ కళ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప మాట్లాడారు. నేడు విద్యారంగంలో. వస్తున్న కార్పొరేటీకరణ, కాషాయికరణ, మతతత్వ ఆలోచనలను తిప్పి కోట్టి అందరికీ విద్య ,సమా నావకాశాల సాధన కోరకు సావిత్రీబాయి స్ఫూర్తితో ఉద్యమించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు వి.విజయలక్ష్మి, మేరీ,నసీమున్నీసా, రంగమ్మ,ప్రమీలమ్మ, విజయలక్ష్మి,ఉపాధ్యా యులు రామలింగప్ప, శాంతమూర్తి, రాముడు, భోజరాజ, సూర్యనారాయణ శెట్టి,సత్యన్న, ప్రసాద్,రామిరెడ్డి, జయన్న, వెంకటేశ్వర్ల, ప్రవీణ్,రామకృష్ణ, ఈరన్న,సూర్యనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి


మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప, తదితరులు

అసంక్రమిత వ్యాధుల ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అసంక్రమిత వ్యాధుల ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టి రోజువారీ నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో వైద్యాధికారుల పనితీరు, లక్ష్యాల ప్రగతిపై జాయింట్ కలెక్టర్ టి. నిశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధుల ఇంటింటి సర్వే అధ్వానరీతిలో వుందని, ప్రోగ్రాం అధికారులు, మెడికల్ అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. వైద్య సిబ్బంది ముఖ ఆధారిత హాజరు కూడా సరిగా లేదని, వంద శాతం హాజరుతో ప్రతి ఒక్క డాక్టర్, వైద్య సిబ్బంది ప్రతి రోజు తప్పకుండా 3 సార్లు వేసేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. గైర్హాజరైన ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో, జిల్లా సర్వజన వైద్యశాలలో కొరతగా ఉన్న, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించుకోవాలని డిసిహెచ్ఎస్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్లను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్స్‌ను క్లియర్ చేయాలన్నారు. ఇమ్యునైజేషన్, సాధారణ టీకాల కార్యకలాపాలను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, డిఐఓ డా.ప్రభావతి దేవి, డిఎల్ఓ డా. బాలాజీ, డా.మల్లికార్జున, డా.సునీత తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి హామీలను నెరవేర్చండి :కలెక్టర్

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చి బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి హామీలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్య ప్రణాళిక అధికారి వేణుగోపాల్, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరామయ్య, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థి బస్సులు నడపండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - డోన్

డోన్ మండలం మల్లెంపల్లె, లక్ష్మిపల్లె, దొరపల్లె గ్రామాల మీదుగా విద్యార్థి బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తెలుగు విజయ్ కుమార్ కోరారు. మంగళవారం డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డిని, ఆర్టీసీ బస్ డిపో మేనేజర్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల విద్యార్థులు చదువుకోటానికి డోన్ పట్టణానికి ప్రతిరోజు కాలినడకన, రైల్వే ట్రాక్ వెంట నడుచుకుంటూ, ప్రైవేటు వాహనాలలో వచ్చి పోతున్నారని తెలిపారు. గతంలో ఇదే గ్రామాల మీదుగా బస్సు తిరుగుతుండేదన్నారు. కరోనా సమయంలో ఆ బస్సును రద్దు చేశారని, ఆ తర్వాత కూడా కొద్ది రోజులుగా బస్సు నడిపినప్పటికీ మళ్లీ గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ఎటువంటి సమాచారం లేకుండా బస్సులను రద్దు చేశారన్నారు. వెంటనే బస్సులు తిప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు, అశోక్, సునీల్, మాబు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్‌టి జాబితాలో చేర్చే వరకు పోరాటం

ప్రజాశక్తి - బేతంచర్ల.

వడ్డెరలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాడుతామని ఎపి రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు లక్ష్మీకాంతయ్య, వడ్డెర కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు గొడ్డేండ్ల వెంకటేష్ అన్నారు. మంగళవారం బేతంచర్లలోని జిఎస్సార్ అండ్ జివిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వడ్డెర సేవా సమితి జిల్లా నాయకులు లంకా సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షులు మక్కల సుబ్బరాయుడు, వి చక్రధర్ అధ్యక్షతన వడ్డెర చైతన్య జిల్లాస్థాయి సదస్సు నిర్వహించారు.

విద్యుత్ తీగలు తగిలి వరి గడ్డి దగ్ధం

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలంలోని బలపాలపల్లి గ్రామ నివాసి ముద్దం సుబ్రమణ్యం తన ట్రాక్టర్‌లో బనగానపల్లె నుండి బేతంచెర్ల మీదుగా బలపాల పల్లెకు పశుగ్రాసం వరిగడ్డిని తీసుకొని వెళుతుండగా బేతంచర్ల డ్రైవర్స్ కాలనీ, సమీపంలో గల పాలిష్ ఫ్యాక్టరీ దగ్గర విద్యుత్తు తీగలు తగిలి దగ్ధమయింది. ట్రాక్టర్ లిఫ్ట్ ఎత్తి వరిగడ్డిని దింపేయడంతో ట్రాక్టర్‌కు, మనుషులకు ఎలాంటి ప్రమాద నష్టం జరగలేదు. 20 వేల రూపాయల నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.

రోడ్లపై సభలు, ర్యాలీలు నిషేధం : సిఐ

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల మండలంలో ఇక నుండి రోడ్లపై సభలు, ర్యాలీలు జరపకూడదని సిఐ ప్రియతమ్ రెడ్డి మంగళవారం తెలియజేశారు. సిఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పద్ధతులు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర మునిసిపల్ పంచాయతీరాజ్ మార్జిన్ల రోడ్లకు ఇది వర్తిస్తుందన్నారు. ఒకవేళ సభలో మీటింగ్‌లు, ర్యాలీలు జరపాలనుకునేవారు రోడ్లకు దూరంగా అనుకూలంగా ఉండే ప్రదేశాలను నిర్ణయించుకోవాలన్నారు. అందుకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుని, కేసు నమోదు చేస్తామన్నారు.

ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి క్షమాపణ చెప్పాలి

- విఆర్ఒల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

వీఆర్వో, వీఆర్ఏలను ఉద్దేశించి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని వీఆర్వో అసోషియేషన్ అధ్యక్షుడు రమణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ పుల్లయ్య యాదవ్‌కు వీఆర్ఓలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఎమ్మిగనూరులో జరిగిన భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో వీఆర్వో, వీఆర్ఏలు రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని, వారు లేకుంటే రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన అవుతుందని ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా వుందన్నారు. రెవెన్యూలో కొందరు తప్పు చేస్తే అందరూ అవినీతిపరులు అనడం సబబు కాదన్నారు. ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా వీఆర్వో, వీఆర్ఏలకు క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం సభ్యులు ఎలా నాయుడు, రామస్వామి, ముంతాజ్, షాహిన్ బి.. విఆర్వోలు అల్లావుద్దీన్, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, బాలకృష్ణ, మనోహర్,మమత తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి విఆర్ఒలు, విఆర్ఎలపై అనుచిత వాక్యలు చేయడం తగదని మండల విఆర్ఒలు, విఆర్ఎలు అన్నారు. తహశీల్దార్ భారతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అవగాహన లేకుండా మాట్లాడం విచారకమన్నారు. మండలంలోని విఆర్ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌వోలు

సకాలంలో జీతాలు ఇవ్వాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా వేధించడం ఇంతవరకు సమంజసమని, తక్షణమే ఇవ్వాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎస్టీయు జిల్లా కార్యాలయం నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ జీతాలు ఆలస్యం కావడంతో ఉద్యోగులు ఇంటి అద్దెలు, గృహ రుణాలు, పిల్లల చదువు ఫీజులు, వైద్య ఖర్చులకు ఎన్నో ఇబ్బందులతో పాటు బాంక్ అధికారుల నుండి వచ్చే ఫోన్‌లతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఉద్యోగులు లకు సకాలంలో జీతాలు చెల్లించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు అజాం బేగ్, ప్రధాన కార్యదర్శి మౌలాలి, నాయకులు నాగేంద్రకుమార్, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు ప్రపంచానికి ఆదర్శం

ప్రజాశక్తి - బనగానపల్లె

వివేకానందుని బోధనలు ప్రపంచానికి ఆదర్శమని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలుకూరు గ్రామంలో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని బోధనల విశిష్టత, భక్తి భావనపై కృషి చేస్తున్న బాల హనుమంతును సన్మానించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెఇ.వెంకటసుబ్బయ్య గౌడ్, రాజు, శ్రీనివాసులు, రామాలయ భక్త బృందం పాల్గొన్నారు.



సన్మానిస్తున్న జెఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి

ఉచిత సేవలను వినియోగించుకోవాలి

- డాక్టర్ విజయ్ కుమార్

ప్రజాశక్తి - శిరివెళ్ల

గర్భిణులు, బాలింతలు, టిబి వ్యాధిగ్రస్తులు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత సేవలను వినియోగించుకోవాలని పిహెచ్‌సి డాక్టర్ విజయకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో ఆశ, ఆరోగ్య సిబ్బందికి కిల్కారి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ నాలుగు కొత్త మొబైల్ యాప్లతో ఆరోగ్యసేవలు ప్రారంభించిందని తెలిపారు. ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు పెంచే ప్రయత్నంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గర్భిణులు, పొగాకు వినియోగదారులు, టిబి వ్యాధి గురించి సలహాలు, సూచనలు, సేవలను నేరుగా ఉచితంగా టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి, పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆవోపా ఆధ్వర్యంలో ఆక్కు పెంచర్ వైద్య శిబిరం

చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలోని కళ్యాణ మండపంలో ఆవోపా ఆధ్వర్యంలో ఆక్యుపెంచర్ వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజస్థాన్‌కు చెందిన ఆక్యుపెంచర్ వైద్యులు రేవంత్ చౌదరి ఆధ్వర్యంలో పట్టణంలో 150 మందికి ఆక్యుప్రెజర్ పద్ధతిలో వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రధానంగా మోకాళ్ళ, నరాలబలహీనత, కీళ్లనొప్పులు తదితర సమస్యలకు ఆక్యుప్రెజర్ పద్ధతిలో చికిత్సలు అందించారు. కార్యక్రమంలో ఆవోపా మండల అధ్యక్షులు సుంకురాజేష్ , కార్యదర్శి ఆదవేని రవి , కోశాధికారి పసుపుల సునీల్ , ఆర్గనైజర్ కూరపాటి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు రేవంత్ చౌదరి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచి సుగుణమ్మ

మారెళ్లలో క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని మారెళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను మారెళ్ల సర్పంచి సుగుణమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచి సుగుణమ్మ మాట్లాడుతూ గతంలో క్రికెట్ పోటీలను చూడాలంటే పట్టణ ప్రాంతాలకు పిల్లలు పోయేవారని, ప్రస్తుతం మారుమూల గ్రామాలలో క్రికెట్ పోటీలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్రీడా పోటీలలో ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కూడా కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలపట్ల ఆసక్తి కనపరచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శివ డాబా ప్రొప్రైటర్ శివన్న, సీనియర్ పాత్రికేయులు కౌలుట్లయాదవ్, మీసేవ యజమాని రాము, సిపిఐ నాయకులు నరేంద్ర, వైసిపి నాయకులు ఘనమద్దిలేటి, వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.



విద్యార్థినిలకు సన్మానం

ప్రజాశక్తి-మద్దికెర

రాష్ట్ర స్థాయిలో ఖోఖో పోటీలలో పాల్గొని వచ్చిన విద్యార్థినులకు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సిపిఐ మండల మాజీ కార్యదర్శి డాక్టర్ పి.వలీసాహెబ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రస్థాయిలో ఖోఖో పోటీలలో ఆడిన శిరీష, సుజాత విద్యార్థినులకు ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని చదువు పట్ల నిర్లక్ష్యం వహించకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేనప్ప, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శ్రీకాంత్, అధ్యక్షులు అరుణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నదితీర పల్లెప్రజల శ్రమధానం-బస్సు రాకకు మోక్షం

ప్రజాశక్తి- సి బెళగల్ : మండలంలోనీ నది తీరం వెంట ప్రభుత్వ దౌర్భాగ్యపు పాలనకు,ఇసుక రీచ్ ల కోసం వచ్చి వెళ్లే భారీ వాహనాలకు రోడ్లు దుర్భరస్థితికి చేరుకొన్నాయి.ఇక్కడే గత అరునెలలుగా బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.కర్నూల్ స్పందనలోను,కోడుమూరు ఎమ్మెల్యేతోను,చివరికి మంత్రులతోనూ చర్చించినను కనీస స్పందన చూపనిస్థితి నెలకొంది.నదితీరా పల్లె ప్రజలు ప్రయాణ అవసరాలు తీరక ఎట్టకేలకు ఈ వారంలో రోడ్లకు స్వంత ఖర్చులతో మట్టిని వేసి గుంతలు పూడ్చివేశారు.మంగళవారం బస్సు రాకతో అరునెలల బస్సు బ్రేక్ కు మోక్షం లభించింది. దింతో అటు విద్యార్థులు,ప్రజలు,ప్రయాణికులు,వాహనదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. మంగళవారం సాయంత్రం నగరంలోని 8వ వార్డు 20వ సచివాలయం పరిధిలోని పెద్ద పడకానాలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని అక్కడికక్కడే వాటిని పరిష్కరిం చాలని 20వ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. మూడున్నరేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు పొందిన లబ్ధిని వివరించి లబ్ధిదారులకు బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షన్ల విషయంలో టిడిపి అనవసరంగా రాద్ధాంతం చేస్తోందన్నారు. పెన్షన్లతో పాటు అన్ని సంక్షేమ పథకాలను పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా అమలు చేస్తున్నామని, అర్హులై వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధిదారులంతా జగనన్నను మరోసారి సిఎంను చేయాలన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు జిల్లా సభ్యుడు అబ్రార్, నాయకులు షాకీర్, ఫరూక్, యూసూఫ్, బసిత్, షాకీర్, శీను, ముస్తాక్, హుస్సేన్, కిరణ్, అష్రఫ్ పాల్గొన్నారు.



కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు హారతి ఇచ్చి స్వాగతం పులుకు తున్న మహిళ

స్త్రీమూర్తులందరికీ ఆదర్శం సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ భారతదేశ చరిత్రలో ఘనకీర్తి సాధించిన మహా సాధ్వి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జన్మదినాన్ని పురస్కరించుకొని 'మహిళా ఉపాధ్యాయునుల దినోత్సవం' పాఠశాల హెచ్ఎం టి. వెంకటరెడ్డి అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. నైస్‌కంప్యూటర్ అధినేత రాయపాటి శ్రీనివాసరావు, పేరెంట్స్‌కమిటి సభ్యులు ఎస్.కరిముల్లా హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం , టీచర్లు పూలమాలవేసి నివాళు లర్పించారు. టీచర్లు టి. సరోజ, అష్రపునిషాబి, జి. శైలజ, ఎం .రంజిత కుమారి, బి. సువర్ణ గౌరి, సి.ఎం.జి మహాలక్ష్మి, డి.రూతమ్మ, వి.జయలక్ష్మి, ఎస్. ముంతాజ్ బేగం, పాల్గొన్నారు.

వ్యకాస జిల్లా 12 వ సభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- సి బెళగల్ :

12వ వ్యకాస జిల్లా మహాసభలను ఈ నెల 7,8 తేదీలలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యకాస మండల నాయకులు మోహన్ కోరారు. మంగళవారం మండలంలోని కార్యకర్తలతో సమీక్షించి కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు దోపిడీ పాలన చేస్తూ పెద్దలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ప్రజాపాలన పూర్తిగా గాడితప్పిందని అనేకం సమస్యల పోరాటానికి జిల్లా మహాసభలు కోడుమూరు పట్టణంలో వేదికగా నిలిచాయని పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న అక్బర్, ఖాజా, మాబు, జైలు, అనుమంతు పాల్గొన్నారు.

ఎంపీకి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు ఎంపి కార్యాలయంలో డాక్టర్ సంజీవ్ కుమార్ జన్మదినం సందర్భంగా కర్నూలు జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి ఎంపీకి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకటరమణ కాలనీ లోని ప్రభుత్వ పాఠశాల నందు చిన్నారులతో కలసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నా పై అభిమానంతో జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలని, తనపై చూపించే అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోనని, కర్నూలు పార్లమెంట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు శాంతికుమార్, దిశా సభ్యులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు ఎంపి నివాసంలో అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకుంటు్న డాక్టర సంజీవ్‌కుమార్

వైసిపి అరాచక పాలనకు చరమగీతం : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అరాచక పాలన కొనసాగిస్తుందని ఈ పాలనకు రాబోయే ఎన్నికలలో చరమ గీతం పాడాలని టిడిపి పాణ్యం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కల్లూరు మండలం నెర్వాడ, గోకులపాడు గ్రామాల ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యమానికి రెండు గ్రామాల మహిళలు గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని గౌరు చరితకు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. కార్యక్రమంలో నెరవాడ గ్రామ నాయకులు జాఫర్, శివ నారాయణ, మొహమ్మద్ అలి, తిరుమలేశు, గోకులపాడు గ్రామ నాయకులు రఘునాథ్ రెడ్డి,లక్ష్మి వరద రెడ్డి,వెంకటేశ్వర్లు, నాగేశ్వర రెడ్డి, సి.శంకరయ్య, లక్ష్మన్న, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, మాజీ ఎంపిపి వాకిటి మాధవి, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న గౌరుచరితారెడ్డి, తదితరులు



యునాని డాక్టర్ అసోసియేసన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్త్న హాఫీజ్‌ఖాన్

ఎపియుడిఎ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆంధ్రప్రదేశ్ యునాని డాక్టర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండరును మంగళవారం యునాని మెడికల్ కళాశాల లో కర్నూలు ఎంపి డాక్టర్ పి సంజీవ కుమార్, కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ. హాఫీజ్ ఖాన్, కర్నూలు డిఎస్‌పి కె వి మహేష్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ హక్ యునాని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జైనులబ్దీన్, మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ హబీబుల్లా, డాక్టర్ పాషా, ఆంధ్రప్రదేశ్ యునాని డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ సర్ఫరాజ్, డాక్టర్ నవీన్, డాక్టర్ దిలవర్, డాక్టర్ కరీమున్నిసా, డాక్టర్ ఫయాజ్, డాక్టర్ మునవర్ పాల్గొన్నారు.

కెజిబివిలో కంటి వెలుగు కార్యక్రమం

ప్రజాశక్తి-తుగ్గలి



కంటి వైద్యం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన తుగ్గలి కస్తూరిబా గాంధీ పాఠశాలలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమం కింద ఆప్తవాలిక్ అసిస్టెంట్ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కింద ప్రతి విద్యార్థికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి ప్రభుత్వం అందించే ఉచితమైన అద్దాలను కూడా పంపిణీ చేశారు. ఇప్పటికే చాలా పాఠశాలలో డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కింద విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. కంటి లోపం ఉన్న వారికి చికిత్స ఉచితంగానే అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ కవిత ఉపాధ్యాయులు విద్యార్థినిలో పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- తుగ్గలి

మండలం పరిధిలోని ఎరుగుడి గ్రామపంచాయతీలో కొత్తగా మంజూరైన పింఛన్లను తుగ్గలి జడ్‌పిటిసి పులికొండ నాయక్, వైసిపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, వైసిపి మండల కమిటీ అధ్యక్షులు జిట్టానగేష్ యాదవ్ మంగళవారం సచివాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అప్పటినుండి వృద్ధులకు, వితంతువులకు వివిధ రకాల పెన్షన్లను ప్రతి సంవత్సరం పెంచుతూ పోతుందన్నారు. దీంతో ఒక్కో పింఛన్ రూ.2,750 లకు పెరిగిందన్నారు. గత సంవత్సరాల్లో ఏ ఎవరూ చేయని పనులను ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసి చూపించార్నారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వైసిపి నాయకులు రామునాయక్ , ఫీల్డ్ అసిస్టెంట్ రామునాయక్ పాల్గొన్నారు.





అభివృద్ధి పథంలో జిల్లా పరిషత్

- ఏడాదిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు
- చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వెల్లడి



ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి మహాత్మగాంధీ కలలు కన్న నిజమైన, అర్థవంతమైన గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా, సుపరిపాలన అందించుటకు ఏడాదిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆయన మీడియాకు అనేక అంశాలను మంగళవారం వెల్లడించారు.

ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణకు , పునర్విభజనకు మునుపు వున్న రెవిన్యూ డివిజన్ల పాతిపదికన, కర్నూలు నంద్యాల, ఆదోని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి పోస్టుల భర్తీ చేశామని పేర్కొన్నారు. ఎంపిడిఒల పదోన్నతుల ప్రక్రియ 2022-డిసెంబర్ మొదటి వారంలోపు పూర్తి చేయ తలబెట్టినప్పటికీ, ఇతర జిల్లాలకు సంబందించి కొద్ది మంది పరిపాలనాధికారులు, ఎంపిడిఒల పదోన్నతులలో తమ కోటా పెంపుదలకై న్యాయ స్థానంను ఆశ్రయించుట వలన - పదోన్నతుల ప్రక్రియకు తాత్కాలికంగా నిలిపివేశామన్నారు. జూనియర్ సహాయకుల ఖాళీలు - కొన్ని ఇతర వర్గాలకు ప్రత్యేకించి నందున లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ కింద నోటిఫై చేశామన్నారు. టైపిస్టు పోస్టు నిర్వహణకు అర్హులైన దిగువ కేడర్ల సిబ్బందికి, లభ్యతమేరకు ఒక వారం లోపల పదోన్నతుల కల్పన ఉంటుందన్నారు. రికార్డు, లైబ్రరీ, ల్యాబ్ సహాయకుల పోస్టులను నేరుగా నియమించుట నిషేదించినందున ఎప్పటికప్పుడు అర్హులైన సిబ్బంది లభ్యత మేరకు దిగువ కేడరు సిబ్బందికి పదోన్నతులు కల్పించి భర్తీ చేశామన్నారు. ఆఫీసు సబార్డినేట్లు , స్వీపర్లు, వాచ్‌మెన్ల పోస్టులు ఎక్కువ సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని, పరిహారపు నియామకం కింద ఇలాంటి పోస్టులలో విధులు నిర్వర్తించుటకు సమ్మతించిన వారికి ఎప్పటి కప్పుడు నియమించుట ద్వారా భర్తీ చేశామని, ఇట్టి ఖాళీలను ఔట్ సోర్సింగ్ ద్వారా కాంట్రాక్టు పాత్రిపదికన నియమించుటకు, అలాంటి వారికి పారితోషికం చెల్లించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

ఆదాయ వనరులు : కర్నూలు జిల్లా ప్రజా పరిషత్తు ఈ ఏడాదిలో వీలైనంత త్వరగా, కర్నూలు , నంద్యాల జిల్లాల వ్యాప్తంగా వున్న జిల్లా ప్రజా పరిషత్తు స్థలాలను, భవనాలను గుర్తించి, వాటి ద్వారా ఏ విధంగా ఆదాయాన్ని పెంపొం దించుకొనుటకు పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిం చుట ద్వారా అనుమతి పొందే వాటికి ప్రభుత్వానికి నివేదించామన్నారు. స్టాంపులు , రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో జిల్లా ప్రజా పరిషత్తు నిత్యం పర్యవేక్షణ చేస్తూ , జిల్లా ప్రజా పరిషత్తుకే కాకుండా మండల ప్రజా పరిషత్తులకు సర్దుబాటు కాగల స్టాంపు డ్యూటీ మొత్తాలకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తు పరంగా ఆక్రమణలకు గురైన ఆస్థులపై ప్రత్యేక పరిశీలన నిర్వహిస్తున్నామన్నారు. ఆక్రమణలకు గురైన వాటిని స్వాధీనం చేసుకొను ప్రణాళిక రూపొందించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తుకు గ్రాంటు-ఇన్-ఎయిడ్, అసైన్డ్ రెవిన్యూ, సొంత మార్గాల కింద సమకూరు నిధులను పారదర్శకంగా, ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు జవాబుదారి తనంతో వినియోగించుకు పలు జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరం వరకు జిల్లా ప్రజా పరిషత్తులో నిర్వహించిన కార్య కలాపాలపై లేవనెత్తిన దాదాపు 350 అభ్యంతరాల పరిష్కారానికి ఒక ప్రత్యేక డ్రైవ్ లాంటి కార్యక్రమం చేపడుతామన్నారు. నాన్ ప్రొవిన్షియలైజ్డ్ సిబ్బంది ఎవరైతే గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ చేశారో అలాంటి వారికి 27 మందికి మాసం ఒక్కింటికి రూ.4,83,254 సంవత్సరానికి రూ.57,99,048 జిల్లా ప్రజా పరిషత్తు సాధారణ నిధుల నుండి చెల్లిస్తున్నామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తు ప్రావిడెంటు ఫండ్ ఖాతాదారులు మొత్తం 7202 మంది నుండి మాసం ఒక్కింటికి సుమారు రూ.19.60 కోట్లు జమ అవుతుం దన్నారు. మౌళిక వసతులు అభివృద్ధి కార్య క్రమాల పరంగా 58 సిబిడబ్ల్యుఎస్ పథకాల ద్వారా కర్నూలు- నంద్యాల జిల్లాలోని 662 ఆవాసాలకు రక్షిత మంచి నీటి సౌకర్యం వీటి నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.64.42 కోట్ల మేర, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.73.82 కోట్ల మేర పరిపాలన పరంగా ఆమోదించామన్నారు. 2021-22 , 2022-23 ఆర్థిక సంవత్సరంలో అంచనా విలువతో 80 పనులు చేపట్టి, రూ.2.18 కోట్ల ఖర్చుతో 43 పనులు పూర్తి చేశామన్నారు. వాస్తవంగా, 15వ ఆర్థిక సంఘం కింద రూ.24.25 కోట్ల విధులు మాత్రమే 2021-22 ఆర్థిక సంవత్సరంలో సమకూరినవి, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి నిధులు సమకూరలేదని, జడ్‌పి సాధారణ నిధుల నుండి 2021-22 , 2022-23 ఆర్థిక సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో మరీ ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ఆవాసాలలో, అంగన్వాడి కేంద్రాలలో మౌళిక వసతుల కల్పన తదితర వాటికి సంబందించి 121 పనులను చేపట్టి రూ.2.74 కోట్ల వ్యయంతో 64 పనులు పూర్తి చేశామన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసిన తదనంతరం, షెడ్యూల్డు కులముల సేవా సహకార సొసైటీకి రూ.51,53,639, జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి 2016 ప్రత్యేకించిన నిధుల నుండి చెల్లింపు.ప్రజా ప్రతినిధుల నుండి మౌళిక వసతుల కల్పనకు సంబందించి అందిన ప్రతిపాదనలను నిధుల లభ్యత మేరకు పరిశీలించి, అందుకు అనుగుణంగా వాటిని మంజూరు చేశామన్నారు. సమావేశాల సందర్భం గా వచ్చే ప్రజా ప్రతినిధుల వసతికొరకు ఒక అతిథిభవనం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రజా పరిషత్తు ప్రస్తుత పాలకవర్గం ఏర్పాటియిన పిమ్మట 04 సర్వసభ్య సమావేశాలను నిర్వహించా మన్నారు. స్థాయిసంఘాల ఆధ్వర్యంలో ఎనిమిది సమావేశాలను నిర్వహించామన్నారు. ఇలాంటి అన్ని సమావేశలలో వివిధ శాఖలకు సంబందించి, వివిధ రకాల పనులకు రూ.812.13 కోట్ల అంచనా విలువతో దాదాపు 38205 పనులకు తీర్మాణం చేశామన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించం

- లైసెన్స్ లేని బోట్లు తిప్పినా, నదిలో కనిపించినా సీజ్ చేస్తాం
- సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి
- జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - కొత్తపల్లి

ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదిలో గత కొంతకాలం నుంచి తిరుగుతున్న ఇంజన్ బోట్ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేదని లేదని, లైస్సెన్ లేకుండా నదిలో కనిపిస్తే సీజ్ చేస్తామని నంద్యాల జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి హెచ్చరించారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప ఘర్షణ వాతావరణం సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. మంగళవారం కొత్తపల్లి మండలం సంగమేశ్వర క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఇరు రాష్ట్రాల బోట్ల నిర్వాహకుల సమావేశంలో ఎస్‌పి పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని సోమశిల బోట్ల నిర్వాహకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి కృష్ణానదిలో ఇంజన్ బోట్లు నడుపుతూ ప్రయాణికులను సిద్దేశ్వరం వద్ద దించుతున్నామని తెలిపారు. సంగమేశ్వరం క్షేత్రానికి వస్తున్న యాత్రికులను, భక్తులను సంగమేశ్వర క్షేత్రం చూపించి తీసుకెళ్తున్నాని చెప్పారు. ప్రస్తుతం సిద్దేశ్వరం ఘాటు నిర్వాహకులు మాత్రం సంగమేశ్వర క్షేత్రం రావడానికి వీలులేదని అడ్డుకుంటున్నారని తెలిపారు. సిద్దేశ్వరం ఘాట్ బోటు నిర్వాహకుల తరపున కొత్తపల్లి జెడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సోమశిల నుంచి ఇంజన్ బోట్ల ద్వారా సంగమేశ్వర క్షేత్రానికి ప్రయాణికులను తీసుకొస్తున్న సమయంలో దూరం ఎక్కువ అవుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి సిద్దేశ్వరం ఘాట్ వరకు తీసుకురావాలన్నారు. సిద్దేశ్వరం ఘాట్ నుంచి ఇక్కడ నిర్వాహకులు సంగమేశ్వర క్షేత్రానికి తీసుకెళ్తారన్నారు. సిద్దేశ్వరంలో స్థానికంగా ఉన్న ప్రజలు మాట్లాడుతూ సిద్దేశ్వరం ఘాట్ బోటులో తమకు కూడా అవకాశం కల్పించాలన్నారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల మధ్య విబేధాలు, ప్రజల మధ్య ఘర్షణలు ప్రేరేపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇరు రాష్ట్రాల ఘాట్ బోట్ నిర్వాహకులు సంబంధిత అధికారులను కలిసి పరిష్కరించుకోవాలి తప్ప గొడవలు సృష్టిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. నదిలో తిరుగుతున్న ప్రతి బోటుకు తప్పనిసరిగా లైసెన్స్, డ్రైవర్‌కు లైసెన్స్, లైఫ్ జాకెట్లు, ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఉంటే తప్ప బోట్లు తిప్పరాదని తెలిపారు. అన్ని వచ్చిన తర్వాత మండల స్థాయిలో సంబంధిత అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసుకొని ఆ కమిటీ సూచనల మేరకే బోట్లు తిప్పుకోవాలని సూచిం చారు. త్వరలోనే సిద్దేశ్వరం నీటిమంపు భూముల సమస్యను కూడా సంబంధిత అధి కారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎగువ ఉన్న సంగమేశ్వరా లయంలో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘు రామ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, పాములపాడు ఎస్సై అశోక్, డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న, ఇరిగేషన్ అధికారులు, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పింఛన్ కానుక

రూ.60.47 కోట్లు నగదు పంపిణీ : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో వైఎస్సార్ పింఛను కానుక కింద 2,19,244 మంది లబ్దిదారులకు రూ.60 కోట్ల 47 లక్షల 83 వేల 250లు నగదు నేరుగా పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. శుక్రవారం రాజమహేంద్ర వరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పింఛను కానుక పంపిణీ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీతా అమృతరాజ్, డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ పింఛను కానుక కింద ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 38,317 మందికి రూ.10.55 కోట్లు, బనగానపల్లిలో 37,300 మందికి రూ.10.34 కోట్లు, డోన్‌లో 32,397 మందికి రూ.8.97 కోట్లు, నందికొట్కూర్‌లో 35,905 మందికి రూ.9.82 కోట్లు, నంద్యాలలో 33,144 మందికి రూ.9.17 కోట్లు, పాణ్యంలో 12,063 మందికి రూ.3.31 కోట్లు, శ్రీశైలంలో 30,118 మందికి రూ.8.29 కోట్లు 16 రకాల పెన్షన్ లబ్దిదారులకు నేరుగా నగదు మొత్తాలు అందజేసినట్లు చెప్పారు. అనంతరం వైఎస్ఆర్ పింఛను కానుక కింద ఆర్థిక సహాయ నగదు మొత్తాలను పెన్షన్ లబ్దిదారులకు జిల్లా కలెక్టర్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్సీ, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్, డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ తదితరులు అందచేశారు.



పెన్షన్ కానుక అందజేస్తున్న కలెక్టర్, జడ్‌పి చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్సీ తదితరులు

ముస్లిం మైనార్టీలు, దళితుల సమస్యలపై నిరంతర పోరాటం

- ఘనంగా ఆవాజ్ జిల్లా 2వ మహాసభ

ప్రజాశక్తి - నంద్యాల

అభివృద్ధి, రక్షణ, లౌకికవాదం అనే మూడు ముఖ్య ఉద్దేశ్యాలతో 2002లో ఆవిర్భవించిన ఆవాజ్ కమిటీ 20 ఏళ్లుగా ముస్లిం మైనారిటీలు దళితుల కోసం అనేక పోరాటాలు చేసిందని ఆవాజ్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ చిష్టి పేర్కొన్నారు. నంద్యాలలోని కుబ్రా ఫంక్షన్ హాల్‌లో ఆవాజ్ జిల్లా 2వ మహాసభ పట్టణ అధ్యక్షుడు ఎస్ఏ బాబుల్లా అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహాసభకు ముఖ్య అతిథిగా ఆవాజ్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ చిష్టి హాజరై మాట్లాడారు. భారతీయ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ మతోన్మాద, అసాంఘిక శక్తులకు వ్యతిరేకంగా ఆవాజ్ ఎనలేని కృషి చేసిందని తెలిపారు. ఈనెల 8, 9వ తేదీలలో జరగబోయే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి హాజరైన నేతలను కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా నందికొట్కూరు అబూబాకర్, జిల్లా కార్యదర్శిగా మస్తాన్ వలిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా బాబుల్లా ఫరూక్, అబ్దుల్ రహిమాన్, సహ కార్యదర్శులుగా సద్దాం, మహబూబ్ బాషా, రఫీ, అక్బర్ బాషా, అక్రమ్, ఇస్మాయిల్, మహబూబ్ బాషలను ఎన్నుకున్నారు. నంద్యాల యూత్ కమిటీలో కైఫ్, జుబేర్‌లను నియమించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ అభినందనలు తెలిపి ఆవాజ్‌ను జిల్లా స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



ఆవాజ్ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ చిష్టి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి

ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎస్‌టియు క్యాలండర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యాధికారులు జిలాని భాష, శ్రీధర్ రావు, మహిళా ఉపాధ్యాయినిలను ఆర్‌జెయుపి నాయకులు నారాయణ రెడ్డి, యుటిఎఫ్ సుంకన్న, పిఆర్‌టియు ప్రసాద్ రెడ్డి, ఎస్‌టియు నాయకులు శ్రీనివాసులు, రమణయ్య, రమణ, దేవి, అంజనమ్మ, ఉపాధ్యాయులు సమత జ్యోతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూ ఇంటర్ కాలేజీయేట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని శ్రీరామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి పర్యవేక్షణలో రాయలసీమ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ 2022-23 నంద్యాల జోన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీ పోచ బ్రహ్మానందారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి కనీసం రెండు గంటలైనా ఆటలు ఆడుకోవాలని తెలిపారు. కళాశాల చైర్మన్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా మైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినయోగించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ కె.బివి.సుబ్బయ్య మాట్లాడుతూ చాలా కాలంగా ఎదురుచూస్తున్న టోర్నమెంట్‌ను ఈ కళాశాలలో జరుగుతున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతర ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మేనేజర్ జి.విజయ్ కుమారి, హేమంత్ రెడ్డి సతీమణి జి.ప్రగతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎం పి పోచా బ్రహ్మనందరెడ్డి



ఉపాధ్యాయులకు తప్పని జీతాల తిప్పలు

- జీతాల కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ ఏడాది జనవరి మూడో తారీఖు వచ్చినా ఉపాధ్యాయులకు జీతాలు పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ నెల కూడా ఉపాధ్యాయులకు జీతాల తిప్పలు తప్పడం లేదు. ప్రతి నెల ఇలా జీతాలు ఆలస్యం అయితే ఇబ్బంది పడాల్సి వస్తుందని, ప్రభుత్వం ఉపాధ్యాయులపైన కక్ష కట్టిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎప్పుడు జీతాలు వేస్తారా అని ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. ఇలా ఐతే తాము చదువులెలా చెప్పేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు.. ఒక్క నెలైతే పర్వాలేదని, ప్రతి నెలా అంటే ఎలా బతికేది, ఈఎంఐలు, పాల బిల్లులు, బ్యాంకు రుణాలు, పిల్లల ఫీజులు ఎలా చెల్లించాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తమ జీతాలు వేయాలని ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు.

ఒకటవ తేదినే జీతాలు చెల్లించాలి

- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకునే జీతాలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఏ తారీకులో ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియడం లేదు. సగటు వేతనంతో రుణాలు, ఇఎంఐలు, ఇతర ఖర్చులను చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. అన్ని సమస్యలు దృష్టిలో పెట్టుకొని వేతనాలు సకాలంలో చెల్లించాలి.



గ్రామ అభివృద్ధే ధ్యేయం : సర్పంచి

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

పారుమంచాల గ్రామ అభివృద్ధే తన ధ్యేయమని సర్పంచి మాధవరం ప్రకాశం పేర్కొన్నారు. మంగళవారం పారుమంచాలలో గ్రామ కార్యదర్శి పార్థసారథి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సర్పంచి, ఎంపిటీసీ, అధికారులు పలు వినతులు స్వీకరించారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న వాటిలో ఇప్పటికే 29 సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నానని చెప్పారు. గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చిన వినతులు అధికారుల దష్టికి తీసుకెళ్లి వాటికి కూడా పరిష్కారం చూపుతామన్నారు. వడ్డేపేటలో సిసి రోడ్డు, డ్రైనేజీ త్వరలో ఏర్పాటు చేయిస్తామని హామీనిచ్చారు. అన్ని వీధుల్లో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం కర్ణ, రైతు సంఘం నాయకులు టీ రసూలు స్వచ్ఛభారత్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు మరియమ్మ, జాఫర్నియా, పాణ్యం రామచంద్రుడు, అభి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైసిపివి నీచ రాజకీయాలు : మాజీ మంత్రి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని, దీన్ని చూసి ఓర్వలేని వైకాపా నాయకులు నీచ రాజకీయాలు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. మంగళవారం మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో టిడిపి నాయకులు గౌరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారాలపై భారాలు వేస్తూ ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నారా లోకేష్ యువత సంక్షేమం కోసం చేపట్టిన పాదయాత్రకు ఆళ్లగడ్డ తాలూకాలోని యువత భారీ ఎత్తున మద్దతు పలకాలన్నారు. నాయకులు పెండేకంటి శంకరయ్య, మౌలాలి తో పాటు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల** : మండలంలోని గోర్విమానుపల్లిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రానికి పట్టిన కర్మ పోవాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనీ ఆదరించాలని కోరారు. టంగుటూరి రసుల్, సిద్ధవటం ప్రతాపు రెడ్డి, అరువ శ్రీరామ్ రాచర్లచంద్ర, వడ్డే రంగనాయకులు, సిద్ధం నరసింహుడు, గజ్జల పెద్దయ్య, సోమిశెట్టి పెద్దనాగయ్య, ఎంపాకుల విశ్వనాథ, బూత్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్న భూమా అఖిలప్రియ

ఆది నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్యాపిలి : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నగదు, బంగారం, నిత్యవసర వస్తువులు కాలి బూడిదై సర్వం కోల్పోయిన ప్యాపిలి మండలం హుస్సేనాపురం గ్రామంలో నివాసముండే బోయ ఆదినారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు కోయలకొండ నాగరాజు, సిఐటియు ప్యాపిలి అధ్యక్షులు రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహిమాన్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ గ్రామంలో పనులు లేక కుటుంబం గడవడానికి చేసిన అప్పులు తీర్చడానికి గుంటూరుకి వలసపోయి మూడు నెలల పాటు పనులు చేసుకొని రూ. 2 లక్షలు సంపాదించుకుని సంతోషంగా సొంతింటికి రాగా కొద్దిగంటలకే ఆనందం అగ్నికి అహుతయిందన్నారు. తెల్లారితే అప్పులు చెల్లిద్దామనుకునే లోపు వారి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి 5 తులాల బంగారం, రెండు బీరువాలు, 12 బియ్యం పాకెట్స్, కందిబెడల (బ్యాల్లు) 2 ప్యాకెట్లు, జొన్నలు 2 ప్యాకెట్లు, కాలి బూడిద అయ్యాయని, కనీసం కట్టుకోడానికి, వండుకోడానికి బట్టలు, వంటపాత్రలు కూడ లేకుండా పోయాయని తెలిపారు. ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు స్పందించి ఆదినారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని, వారికి ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని కోరారు.



సిఐటియు రాష్ట్ర మహాసభలో పాల్గొన్న నంద్యాల జిల్లా ప్రతినిధులు

రాష్ట్ర పోటీల్లో తుమ్మలూరు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - పాములపాడు

పొద్దుటూరులో గతేడాది డిసెంబర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తుమ్మలూరు జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థి ఎస్. ఉమేష్ చంద్ర ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచాడు. విద్యార్థి ఉమేష్ చంద్రను జెడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం జి సుంకన్న, ఫిజికల్ డైరెక్టర్ సుమలత, ఉపాధ్యాయులు అభినందించారు.

పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు, దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆ గ్రామ సర్పంచి మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలో పారిశుధ్య పనులను కార్మికులతో చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ వాడవాడలా డ్రైనేజీ కాలువలతో పాటు వీధులలో బ్లీచింగ్ పౌడర్, దుర్వాసన వెదజల్లకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి కుటుంబం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్య మెలకువలతో అవగాహన కలిగి ఉండి వ్యాధులు దరిచేరకుండా తగిన జాగ్రత్త వహించాలని సూచించారు.




సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న సప్తశైల రాజేష్

సమస్యల పరిష్కారానికే 'గడప గడప'

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్

ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికే 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. డోన్ పట్టణంలోని ఏడో సచివాలయ పరిధిలో 10, 11వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అక్కడికక్కడే కొన్నింటిని చైర్మన్ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జాకిర్ హుస్సేన్, కౌన్సిలర్లు రమాదేవి, మౌలాలి, ఫాతిమా ఆర్ట్ రమణ దారాహినాథ్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, స్వర్ణలత, వైసిపి నాయకులు పోస్ట్ ప్రసాద్, జనార్దన్, శ్రీధర్ నాయుడు, సుధాకర్, మల్లికార్జున, భాస్కర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

విద్యార్థి దశనుండే న్యాయ చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆత్మకూర్ సీనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణంలో పట్టణంలోని పద్మావతి హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోర్టులో కేసులు ఏ విధంగా పరిష్కారమవుతున్నాయి, ఏ చట్టం వల్ల, ఏ ప్రయోజనాలు ఉన్నాయని అంశాలపై ఆయన విద్యార్థులకు వివరించారు. సీనియర్ న్యాయవాదులు శ్రీధర్, అడిగె రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - పాములపాడు

హౌసింగ్ లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం ప్రారంభించకుంటే వారి ఇల్లు రద్దు చేయబడతాయని గ్రామంలోని వాలంటరీలు, హౌసింగ్ అధికారులు అవగాహన కల్పించాలని నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధి అధికారి రఘువరన్ తెలిపారు. మంగళవారం పాములపాడులో హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చేస్తారని, ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. లబ్ధిదారులు తమ ఇళ్ళను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమిత్రమ్మ, హౌసింగ్ డిఈ ప్రభాకర్, ఏఈ శివరామకృష్ణారెడ్డి, ఐకెపి ఎపిఎం అనురాధ పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆయా గ్రామాలలో 7 అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రుద్రవరం-5 అంగన్వాడి కేంద్రానికి(ఎస్సీ), ఆర్ నాగులవరం (బీసీ-ఏ), హరినగరం (ఎస్టి), ముకుందాపురం (ఓసి), ఆలమూరు (బి,డబ్ల్యు,ఎస్), చిత్రేనిపల్లి (బిసి,బి), తువ్వపల్లి (ఓసి) రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేస్తారన్నారు. 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి 21 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు వారు ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఆళ్లగడ్డ ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

టిప్పర్‌ను ఢీకొట్టి యువకుడి మృతి

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం గ్రామానికి చెందిన పాల సమర (22) వైకుంఠ ఏకాదశి సందర్భంగా మద్దిలేటి స్వామిని దర్శించుకొని పాణ్యంకు బైక్‌పై వస్తుండగా పిన్నాపురంకు పోయే దారి వద్ద ఆగివున్న టిప్పర్‌ను ఢీ కొట్టడంతో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు.. తీవ్రంగా గాయపడిన సమరను వెంటనే అతని మిత్రులు ఆంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆలస్యం కావడంతో మిత్రులే బైక్‌పై కొంత దూరం తీసుకొచ్చారు. ఎదురుగా వచ్చిన ఆంబులెన్స్‌లో ఎక్కించి శాంతిరాం తరలించారు. పరిస్థితి విషమించడంతో కర్నూల్ తరలించారు. కోలుకోలేక యువకుడు మమృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వంతెన త్వరగా పూర్తి చేయాలి : వైసిపి

ప్రజాశక్తి - చాగలమర్రి


చాగలమర్రిలో ఆర్ అండ్ బి శాఖకు చెందిన ముత్యాలపాడు రోడ్డు విస్తరణలో పనుల్లో భాగంగా స్థానిక పెద్దమ్మకాణం వీధిలోని మసీదు సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలని వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ ఆర్ అండ్ ఆధికారులను కోరారు. మంగళవారం వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులకు తగు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ ఉన్నారు.


పనులను పరిశీలిస్తున్న షేక్ బాబులాల్

చల్లా కుటుంబాన్ని విమర్శించే అర్హత ఏ ఒక్కరికీ లేదు : చల్లా విగ్నేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - అవుకు

రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత ఏ ఒక్కరికీ లేదని చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జనవరి 1న తన తండ్రి చల్లా రామకృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులందరం కలిసి చల్లా సమాధి వద్ద నివాళులు అర్పించేందుకు వెళ్లే సమయంలో చల్లా భగీరథ్ రెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మిని ఆహ్వానించామన్నారు. అయితే ఆమె హాజరు కాకుండా సాయంత్రం ఆమె కొందరు ఆకతాయిలతో కలిసి బైక్ ర్యాలీ చేసుకుంటూ సమాధి వద్ద నివాళులు అర్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంటివద్ద టపాసులు పేల్చుతూ చల్లా కుటుంబాన్ని అగౌరవ పరిచే విధంగా మాట్లాడుతుండడంతో మా చిన్నాన్న ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి బయటకు వచ్చి అల్లరిమూకలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిని పంపించారన్నారు. త్వరలోనే తన కార్యచరణ ప్రణాళికను ప్రకటిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చల్లా విగ్నేశ్వర్ రెడ్డి

పింఛన్లపై పచ్చ నాయకులు విష ప్రచారం

- ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాష్ట్రంలో పచ్చ జెండా నాయకులు పింఛన్లు పోతున్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా విష ప్రచారాలు చేస్తున్నారని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాలు పేర్కొన్నారు. నంద్యాల మున్సిపాలిటీ, మండలంలో నూతనంగా మంజూరయిన 1050 పింఛన్లను లబ్ధిదారులకు ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డిలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చ నాయకుల మాటలు ప్రజలు నమ్మాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమన్నారు. ప్రజల అండదండలు ఎల్లప్పుడూ వైయస్సార్ ప్రభుత్వానికి ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, నంద్యాల మండల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎమ్మార్వో శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు ఇన్చార్జులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రిలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వైయస్సార్ పెన్షన్లను సర్పంచ్ తులశమ్మ, ఉప సర్పంచ్ షేక్ మొహమ్మద్ సోహెల్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్లి నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ,మండల కో ఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, ఎంపిటిసిలు వార్డు సభ్యులు, రాష్ట్ర మహిళా ఆర్థిక సంస్థ డైరెక్టర్ బాలవిద్య కార్యకర్తలు పాల్గొన్నారు. **గోస్పాడు :** గోస్పాడు మండలంలో నూతనంగా మంజూరయిన పింఛన్లను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిపి మధుసూదన్ రెడ్డి, గోస్పాడు ఎంపిపి ఆర్దర్ సైమన్, వైస్ ఎంపీపీ జనార్ధన్ రెడ్డి, డిఎల్‌డిఒ జనార్ధన్ రావు, ఎంపిడిఒ సుగుణ శ్రీ, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డులో కమిషనర్ పి. శ్రీనివాసరావు , కౌన్సిలర్ ఎస్.ఎస్ షేక్ శావలి , వైసిపి నాయకులు షంషార్ ఆధ్వర్యంలో కొత్త పింఛన్ పంపిణీ చేశారు. **రుద్రవరం :** రుద్రవరం మండలానికి 178 కొత్త పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో మధుసూదన రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. వైసిపి సీనియర్ నాయకుడు పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైసిపి నాయకులు వైరి బ్రహ్మం, అధికారులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం ద్వారా 467 మంది లబ్ధి దారులకు నూతన పెన్షన్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసిపి నియోజకవర్గ పరిశీలకులు అప్జల్ ఖాన్, డిఆర్‌డిఎ జిల్లా పిడి శ్రీధర్ రెడ్డి, డిసిఓ జనార్దన్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, తహశీల్దార్ రామకృష్ణలు పంపిణీ చేశారు. ఎంపిపి మానసవీణ, ఉప మండలాధ్యక్షురాలు మంగళపల్లు లక్ష్మీదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరుడ జీవనమ్మ, చేనేత రాష్ట్ర డైరెక్టర్ శ్యామలాదేవి, పట్టణ సర్పంచి ఎల్లమ్మ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరావు రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జిల్లెల శివరామిరెడ్డి, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, కొత్తపేట సర్పంచి రమణ, నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహ్మద్ హుస్సేన్, కోడూరు రామచంద్రారెడ్డి, జిల్లెల శంకర్ రెడ్డి, కుమ్మరి సురేష్ బాబు, జోలాపురం తిరుపాల్, తమ్మడపల్లె సర్పంచ్ వెంకటరామిరెడ్డి, పసుపల సర్పంచ్ మూల మోహన్ బాబు గౌడ్, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, ఈవో ఖలీల్, ఎంపిటిసిలు, పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఎర్రగుడి మాజీ సర్పంచ్ యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి అన్నారు. నూతనంగా మంజూరయిన పింఛన్లను వారు పంపిణీ చేశారు. అనంతరం సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు. **వెలుగోడు :** మండలంలోని రేగడగూడూరు గ్రామంలో వైసిపి నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి తిరుపం రెడ్డి, మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి కొత్త పింఛన్లను పంపిణీ చేశారు.


పెన్షన్ కానుక అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు


పెన్షన్ కానుక అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎర్రగుడి మాజీ సర్పంచ్ యాపర్ల వెంకటేశ్వర రెడ్డి సర్పంచ్ కంబగిరి స్వామి


పింఛన్ పంపిణీ చేస్తున్న నాయకులు తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి

ఫిబ్రవరి 11లోపు మరమ్మతులు పూర్తి చేయాలి : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11న ప్రారంభం కానున్న సందర్భంగా ఆ లోపలనే అన్ని మరమ్మతు పనులు పూర్తిచేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. దేవస్థానం పరిధిలో జరుగుతున్న ఆలయ ప్రాంగణం, పుష్కరిణి, పంచమఠాల పునరుద్ధరణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ఆలయ ప్రాంగణంలో బండ పరుపు పనులు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పెయింటింగ్ పనులు, అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సాలు మండపాల పనులు పూర్తి చేయాలన్నారు. తూర్పు, దక్షిణ భాగాలలో ఉన్నట్లుగానే ఉత్తర భాగంలో కూడా ప్రాచీన కట్టడాల నిర్మాణాలు, సాలు మండపాలు ఉండాలన్నారు. ఆలయ పుష్కరిణి వెనుక భాగాన ప్రధాన ఆలయం తూర్పు ప్రాకారానికి ఎదురుగా మాఢ వీధికి తూర్పు భాగాన రక్షణ చర్యలలో భాగంగా స్టీల్‌తో రక్షణ గ్రిల్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఘంటా మఠం పనులను పరిశీలించారు. పంచ మఠాలను కలుపుతూ ఒకే రహదారి ఏర్పాటు చేయాలని సూచించారు. పచ్చిక బయలు ఏర్పాటు చేయాలన్నారు. దేవతా వృక్షాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్ద నిర్మిస్తున్న గోపూజ మందిరాన్ని పరిశీలించారు. గోపూజ మందిరంలో గోవులకు తాగునీరు, గాలి, వెళుతురు ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యవంతంగా గోపూజ మందిరాన్ని నిర్మించాలన్నారు. సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేయాలన్నారు. మల్లమ్మ మందిరం ప్రాంగణంలో సుందరీ కరణను పెంచాలని ఉద్యానవగన విభాగాన్ని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారెడ్డి, శ్రీశైలం ప్రభ ఎడిటర్ డాక్టర్ సి.అనిల్ కుమార్, సహాయ స్తపతి జవహర్, సహాయ కార్య నిర్వాహక ఇంజనీర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇఒ లవన్న

ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి -ప్యాపిలి

ఆశా వర్కర్లకు రూ.15 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహిమాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జలదుర్గం పిహెచ్‌సిలో సిఐటియు డోన్ మండలాధ్యక్షుడు పిక్కిలి రామాంజనేయులు అధ్యక్షతన ఆశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మరణించిన ఆశ వర్కర్ల కుటుంబానికి ఎక్స్గ్రేషియా రూ.50 లక్షలు ఇవ్వాలని, కార్మిక చట్టాల మార్పులు ఆపాలన్నారు. మరణించిన, రిటైర్మెంట్ అయిన ఆశ వర్కర్ల స్థానంలో అర్హులైన కుటుంబ సభ్యులను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎం నిబంధన ప్రకారంగా పట్టణ, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలలో ఆశాలను నియమించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నాణ్యమైన సెల్ఫోన్లను, 4జి సిమ్ ఇవ్వాలన్నారు. సంబంధం లేని పనులు చేయించరాదన్నారు. రాజకీయ అధికార వేధింపులను అరికట్టాలన్నారు. మెయింటినెన్స్ చేసే రికార్డులు హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. సచివాలయాలు అనుసంధానం ఆపాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా గుర్తించాలని కోరారు. మెడికల్ మెటర్నటీ లీవ్లు ఇవ్వాలని, రిటైర్మెంట్ 62 సంవత్సరాలకు జీవో విడుదల చేయాన్నారు. 1000 నుండి 1200 జనాభాకు ఒక ఆశ వర్కర్‌ను నియమించాలన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగ దేవమ్మ, ఉపాధ్యక్షురాలు రాంబి, చౌడేశ్వరి, కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీదేవి,సహాయ కార్యదర్శిగా సుజాత, నాగవేణి, కమిటీ సభ్యులుగా శాంత కుమారి, కవితలను ఎన్నుకున్నారు. సమావేశంలో మల్లేశ్వరి, నాగమద్దమ్మ, పద్మావతి, రాధమ్మ, దేవమ్మ, కమల, పెద్దక్క, సునీత తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారుల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పగిడ్యాల

మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ అన్నారు. మంగళవారం మండలంలోని మూర్వకొండ ఘాట్ సమీపాన ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకంలో భాగంగా శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేప పిల్లలను ఎమ్మెల్యే వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సమవేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మత్స్యకారుల అభివృద్ధికి కోసికట్ల, రోహు, బొత్స, రవ్వకరాల 35.75 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. ప్రభుత్వం నిషేధించిన వలలతో చేపల వేట చేయకుండా చేపలను కాపాడుకోవాల్సిన బాధ్యత మత్స్యకారులపై ఉందన్నారు. ప్రజా సంక్షేమానికి వైసిపి ప్రభుత్వ పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా మత్స్య శాఖ జెడి రఘువీరారెడ్డి, కర్నూలు డిడి శ్యామల, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి భరత్‌లాల్, ఎడి పాపన్న, ఎంపిడిఒ వెంకటరమణ, తహశీల్దార్ భారతి, ఇఒఆర్‌డి పుల్లయ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, సర్పంచులు కూరాకుల రాజేశ్వరి, పెరుమాళ్ళ శేషన్న, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కృష్ణా నదిలో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణం 18వ వార్డులోని పద్మనాభరావు వీధి, సత్రం వీధులలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల, కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి (వాసు) తో ఇంటింటికి వెళ్లి నవరత్నాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయిబ్ రసూల్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు డాక్టర్. శీలం సురేంద్ర నాథ్ రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** మండలంలోని బుక్కాపురం గ్రామంలో గడపగడప కార్యక్రమంలో భాగంగా ఆర్‌బికె వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. తాసిల్దార్ జనార్ధన్ శెట్టి, ఇంచార్జ్ ఎంపీడీవో నాగజ్యోతి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఈ నాగేశ్వర్ రెడ్డి, పిఆర్ఏఈ రమణ, నంద్యాల రూరల్ సీఐ రవీంద్ర, ఎస్సై నాగార్జున రెడ్డి, బుక్కాపురం వైసిపి నాయకులు రఘు, శ్రీనివాసులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం సచివాలయం పరిధిలోని మెయిన్ బజార్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్, గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, సర్పంచ్ బైరి విజయలక్ష్మి, తాసిల్దార్ వెంకట శివ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎఒ జ్యోతి, ఉపాధి ఏపీఓ ప్రతాప్, పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, పి ఆర్ ఏ ఈ వెంకటరాముడు, , విద్యుత్ రాఘవేంద్రారెడ్డి ఆర్డబ్ల్యూఎస్సీ ఏఈ ప్రమోద్, కార్యదర్శులు, మహమ్మద్ రఫీ అరవింద నాయక్, మౌనిక, వీఆర్వోలు వెంకటరమణ, యువకాంత్ పాల్గొన్నారు.

98 జిఒ ప్రకారం ఉద్యోగాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు బాధితులు వినతి

జూపాడుబంగ్లా : శ్రీశైలం ప్రాజెక్టుకు వేల ఎకరాల భూములిచ్చామని, 98 జీవో ప్రకారం నిర్వా సితులకు ఉద్యోగాలు ఇప్పించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్‌కు బాధితులు వినతిపత్రం అందజేశారు. తాటిపాడు గ్రామంలో సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆర్థర్ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన వారి కోసం ఇప్పటికే పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడానని, మరోసారి సిఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మాజీ జెడ్పిటిసి రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, ఉస్మాన్ భాష, మాధవరం దేవ సహాయం, పల్లె శివానందరెడ్డి, జంగాల పెద్దన్న, కర్ణాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ ఫలాలను గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా


తాటిపాడు గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

5న ధర్నాను జయప్రదం చేయండి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నకిలీ పత్తి విత్తనాలు, అతివృష్టి, అనావృష్టితో పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 60 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఈ నెల 5న కర్నూలులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు కోరారు. మంగళవారం నందికొట్కూర్ మున్సిపాలిటీ జైకిసాన్ పార్కులో అఖిలపక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా నాయకులు రఘురాం మూర్తి, వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకుడు బి.రాజు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా, అనంతపురం జిల్లాలో దాదాపు 80 వేల ఎకరాల్లో పత్తి సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఖరీఫ్‌లో మొక్కజొన్న, మిరప, ఉల్లి, మినుము తదితర పంటలు వర్షాల వల్ల నష్టపోయారని, వాటికి కూడా ఎకరాకు 60 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకు 5వ తేదీ చలో కర్నూల్ ధర్నా కార్యక్రమానికి వామపక్ష రైతు, ప్రజా సంఘాలు, తెలుగు నాడు, రైతు సంఘం పిలుపునిచ్చిందని, రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ధర్నా కరపత్రం విడుదల చేశారు. సమావేశంలో. వ్యకాసం జిల్లా నాయకులు పకీర్ సాహెబ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి మహానంది, రైతు సంఘం తాలూకా కన్వీనర్ ఎస్ మహమ్మద్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, అధ్యక్షురాలు ఆర్.జయరాణి, మండల కార్యదర్శి సి.నాగన్న, రైతు నాయకులు వి.రంగస్వామి, మహిళా సంఘం నాయకురాలు నూర్జహాన్, కెవిపిఎస్ నాయకురాలు రంగమ్మ, హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు

ప్రజాశక్తి - శ్రీశైలం

ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, ఆమె ఆశయాలను కొనసాగించాలని కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు వై ఆశీర్వాదం పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం శ్రీశైలం మాణిక్యం చెంచుగూడెంలో ఆమె చిత్రపటానికి ఆదివాసి చెంచు గిరిజనులు ఘనంగా నివాళ్ళులర్పించారు. నాయకులు జెండాలమ్మ, కుడుముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పాణ్యం సిమెంట్ జూనియర్ కాలేజీలో జ్ఞాన నిధి సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తిమ్మయ్య, మధుసూదన్‌ల ఆధ్వర్యంలో కాలేజీ ప్రిన్సిపల్ బాలకృష్ణ నివాళి అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు ఉమా, సంధ్యారాణి, వైష్ణవిలను సన్మానించారు. వివిధ రకాల పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, ఉపాధ్యక్షుడు ఈశ్వర్, కోశాధికారి మధుసూదన్, ముత్యాలు, ఎల్లయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు. **ప్యాపిలి :** సావిత్రి బాయి పూలే చిత్రపటానికి యుటిఎఫ్ నాయకులు సర్వజ్ఞ మూర్తి, శాంతి ప్రియ, విజయనిర్మల, లతీఫ్‌లు నివాళ్ళులర్పించారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల పట్టణంలో దేవనగర్‌లోని జీనతుల్ ఖురాన్ మద్రసాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్. రియాజ్, జిల్లా నాయకులు దివాకర్, జీనతుల్ ఖురాన్ మద్రసా నిర్వాహకులు జకీ భాయ్ నివాళులర్పించారు. **చాగలమర్రి** పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించారు. **మహానంది** మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎపియుఎస్ శాఖ ఆధ్వర్యంలో హెచ్ఎం రవణమ్మ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. **సంజామల :** మండలంలోని అన్ని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా ఉపాధ్యాయులు నిర్వహించారు. **అవుకు :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వాయించారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. **కొలిమిగుండ్ల :** ఎంపీడీవో కార్యాలయంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు, ఎంఈఓ జిలాని భాష, గత ఎంఈఓ శ్రీధర్ రావు నివాళ్ళులర్పించారు. **బనగానపల్లె :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నంద్యాల డివిజన్ అధ్యక్షుడు అమీర్ భాష ఆధ్వర్యంలో పట్టణంలోని అరుణోదయ యుపి స్కూల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పించారు. హెచ్ఎం ఇమామ్ హుస్సేన్, మహబూబ్ బాషా, రజియా, కరుణ, సోని, షబానా తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం** మండలం సుగాలి మెట్టలో వున్న ఆదర్శ పాఠశాలలో ప్రజా సంఘాల నాయకులు పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. **పాములపాడు :** మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ రత్న రాధిక ఎంపీడీవో సుమిత్రమ్మ సర్పంచ్ భాగ్యమ్మ బీసీ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర యాదవ్ ప్రచార కార్యదర్శి రాంబాబు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నాగమ్మ ప్రైవేటు గ్రంథాలయ నిర్వాహకులు డాక్టర్ నాగన్న జిల్లా బీసీ సంఘం కార్యదర్శి ఆర్ ఎస్ ఆర్ గోపాల్ గ్రామ పెద్దలు చౌడయ్య ఎల్లయ్య వెంకటేశ్వరరావు మండల బీసీ నాయకులు బత్తుల సంజీవ రాయుడు ప్రజా సంఘాల నాయకులు అబ్రహాము దేవ భక్తుడు సాములు జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు భూమి పూజ నిర్వహించారు. **డోన్ :** డోన్ ఐఎఫ్‌టియు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు రంగనాయకులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పాలమర్రి ఎంపిపి పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి ఎంఇఒ సుభాన్, ఉపాధ్యాయుల పూలమాల వేసి నివాలర్పించారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహారాజశ్రీ నంద్యాల జిల్లా ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబరు 37/2022

గాంతి శ్రీహరి. ...వాది

వర్సెస్

చాకలి లింగస్వామి.

...ప్రతివాది

ప్రతివాది

చాకలి లింగస్వామి
తండ్రి చాకలి వెంకటస్వామి,
వయస్సు 34 సంIIలు,
ఇంటి నెంబరు 3-91,
కరుకుంద గ్రామము,
ఆత్మకూరు మండలము,
నంద్యాల జిల్లా.

ప్రతివాదికి దావా సమన్లు

వాది, ప్రతివాది అయిన మీపై దావా వేసి ఉన్నాడు. పై కేసు మీ హాజరు కొరకు 24/1/2023వ తేదిన వాయిదా ఉన్నది. కావున ఆ వాయిదా దినమున 10:30 గంటలకు పై కోర్టులో నీవు ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీవు పై దావాకు సంబందించి నీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలుపుకొన వచ్చును. లేని యెడల పై కేసు విషయమున నీ పరోక్షమున పై కోర్టు వారు తిర్మానించెదరు.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా 24/01/2023

జి.సుధాకరరెడ్డి,
బి.కాం.బి.ఎల్,
న్యాయవాది,
ఆత్మకూరు, నంద్యాల జిల్లా.
సెల్ : 9849250393,
8125250393